ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 25, జులై 2024 16 పేజీలు




16వ పేజీలో...

## ఆదర్శ పాఠశాలల మిగులు పనులు ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తాం

ఆఫ్‌టైప్ ప్లాంట్స్‌ని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలి

ఎన్నివేల మొక్కలైనా సరఫరా చేసి తీరతాం

ఆయిల్‌ఫెడ్‌లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది

డ్రిప్ పరికరాలపై రైతుని జిఎస్‌టినుంచి మినహాయించాలి

ప్రభాతవార్తతో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి



# పేటలో రిఫైనరీకి.. ప్రతిపాదన

వివరాలు 2లో..



ప్రభాత వార్తతో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ ఛైర్మన్ జంగా

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట-దమ్మపేట మండలాల పరిధిలో ఎన్నోఏళ్ళుగా డిమాండ్‌లో ఉన్న "ఎడిబుల్ ఆయిల్ రిఫైనరి" స్థాపనకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ ఛైర్మెన్ జంగా. రాఘవరెడ్డి అన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన తొలిసారిగా ఈ ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం స్థానిక సమాఖ్య అతిథిగృహంలో ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే పబ్లిక్‌రంగ సంస్థ యాజమాన్యంలో రెండు భారీ పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్లలో పెద్దఎత్తున క్రూడ్‌పామాయిల్ ఉత్పత్తి అవుతున్నందున స్థానికంగా నూనెశుద్ధి కర్మాగారం ఉండాలనేది ఇక్కడి రైతుల చిరకాల కాంక్షగా ఉన్న సంగతిని ప్రభాతవార్త ఆయన దృష్టికి తీసుకువెళ్ళినప్పుడు ఛైర్మెన్ పై విషయాన్ని

## రుణ మాఫీ చిట్టా.. లోపాల పుట్ట!

మొండి బకాయి దారుల పేరుతో అందని మాఫీ

రేషన్‌కార్డు లేదని మరికొందరికి ఆగిన మాఫీ

అన్నీ కొర్రీలే అంటున్న మాఫీ పొందని రైతులు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ చిట్టా అంతా లోపాల పుట్టగా ఉందని కొందరు రైతుల నుండి విమర్శలు వస్తున్నాయి. రుణమాఫీ పొందిన రైతులు పండుగ చేసుకుంటుంటే మాఫీ అవుతుందని ఆశించి పలు కారణాలతో మాఫీ పొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతుల రుణాలు మాఫీ చేసిన విధంగానే ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా రకరకాల నిబంధనలు పెట్టకుండా అందరి రుణాలు మాఫీ చేస్తారని తామంతా ఆశించామని కానీ రుణమాఫీ అమలు చూశాక నాడు వైఎస్ఆర్ అమలు చేసిన రుణమాఫీ విధానానికి ప్రస్తుత విధానానికి

2వ పేజీలో...





## సూదిమందిచ్చి మందులిస్తేనే సరిపోదు

ఇల్లెందు వైద్యశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు భరోసా కల్పించండి...వైద్యం కోసం వచ్చే వారికి సూదిమందించి, మందులిస్తేనే సరిపోదు... వ్యాధి తీవ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలను కాస్త వివరించండి... రోగులకు నిర్వహించిన పరీక్షలకు సంబందించి కే-షీట్‌లో వివరాలు లేకుంటే ఎలా..అని కలెక్టర్‌జితిష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు.

8వ పేజీలో...



## విపత్కర సమయాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

- సైబర్ నేరాల పట్ల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు అవగాహన
- నెలవారి సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



16లో..

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులకు ప్రశంసలు

## ఒకే రోజు 12 కాన్పులు



2లో...

ప్రత్యేకంగా వైద్యులను అభినందించిన ఎమ్మెల్యే పాయం, జిల్లా కలెక్టర్, డీసీహెచ్‌ఎస్‌లు

# పేటలో రిఫైనరీకి ప్రతిపాదన

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉటంకించారు. బోర్డు మీటింగ్‌లో ఒక అంశంగా పొందుపరుస్తానని ఈ ప్రాంత రైతాంగానికి హామీ ఇచ్చారు. హాఫ్‌టైప్ ప్లాంట్స్ సమస్య తీవ్రంగా సగటు రైతుని నిలువునా నాశనం చేస్తున్నదని, ఈ ప్రమాదం నుంచి తేరుకోవడం మన తక్షణ కర్తవ్యమని ఆయన అంగీకరించారు. దీనికోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నర్సరీలను సిద్ధంగా ఉంచి, ఉచితంగా సమకూర్చడానికి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్తగా సాగులోకి రావాలనుకుంటున్న రైతాంగమంతా పామాయిల్ పట్ల ఏవిధమైన ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతాంగం చాలా సంతోషంగా ఉన్నదనే సంగతిని రాష్ట్రమంతా గుర్తించేలా చూడాలన్నారు. ఇతర జిల్లాల్లో అధికశాతం రైతులకు ప్రాసెసింగ్ యూనిట్లు లేకపోవడం మూలంగా కాస్త అనాసక్తితో ఉన్నట్లు కనిపించిందని, ఐతే అవసరమైన అన్నిచోట్లా ఫ్యాక్టరీలు పెట్టించితీరతామన్నారు.

ప్రైవేటు సెక్టార్ కి కేటాయించిన ప్రాంతాల్లో సంబంధిత కంపెనీలు ఈ విషయంలో వేగంగా స్పందించాలని రెడ్డి పిలుపునిచ్చారు. డ్రిప్ పరికరాల సబ్సిడీ లో రైతునెత్తిన 5శాతం జిఎస్‌టి పెనుభారంగా ఉన్నదని, దీన్ని తీసేసేందుకు తాను వ్యవసాయ మంత్రికి కూడా విజ్ఞప్తి చేశామన్నారు. ఆయిల్‌ఫెడ్‌లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నదని, అతి తక్కువ వేతనాలతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శక్తికి మించి శ్రమపడుతున్నట్లు తాను గమనించానని, అవకాశం మేరకు ఈ అవస్థలనుంచి విముక్తికలిగించేలా చూస్తామన్నారు. అదేవిధంగా పామాయిల్ తోటల విస్తరణలో ప్రధాన భూమిక వహించే రాష్ట్ర ఉద్యానవన శాఖ అధికారుల పాత్ర శ్లాఘనీయమన్నారు. కానీ వీళ్ళుకూడా మండలాల్లో తగిన సిబ్బంది లేక తంటాలు పడుతున్నారని, అందుకోసం ఇటు ఆయిల్‌ఫెడ్-అటు హార్టికల్చర్ ల ను సమన్వయపరచి మంచి ప్రత్యామ్నాయాన్ని సమకూర్చుకుంటామని రాఘవరెడ్డి ఆశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఆయిల్‌పాం రైతుల స్ఫూరితో తాను రాష్ట్రమంతా ఎక్కడైతే ఈ సాగుకు యోగ్యత ఉన్నదో అన్నిచోట్లా ఇదేవిధంగా అభివృద్ధి చేసేందుకు తన పదవీకాలాన్ని వినియోగిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఫెడరేషన్ సమస్త కార్యాకలాపాలన్నీ రైతు ప్రయోజనం కోసమే పనిచేయాలని, ఎక్కడా ఏ లోపాలూ లేకుండా స్వీయ నియంత్రణ తో ముందుకు సాగుతామని, ఏ రైతుకి ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా తాను అన్నివేళలా వారి సమస్యలు వినడానికి అందుబాటులో ఉంటానన్నారు. వెహికల్ ఎలవెన్స్ సరిపోవడం లేదని, పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని భద్రాద్రి జిల్లా హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ ఈ సందర్భంగా ఛైర్మెన్‌కి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా హార్టికల్చర్ అధికారులు రమణ, భారతి, ఆయిల్‌ఫెడ్ జిఎం సుధాకరరెడ్డి, రిసోర్స్ పర్సన్ రాజశేఖరరెడ్డి, డివిజినల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ, ఫ్యాక్టరీ మేనేజర్లు కల్యాణ్, నాగబాబు ఉన్నారు.

# రుణమాఫీ చిట్టా... లోపాల పుట్ట...!!

**(మొదటి పేజీ తరువాయి..)**

తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. అదే సందర్భంలో గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ప్రభుత్వం వస్తే రైతుల రుణాలు మాఫీ చేస్తామని మీరు బ్యాంకుకు వెళ్లి బకాయిలు చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారని ఇప్పుడు ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత తమను మొండి బకాయిదారులుగా పేర్కొంటూ ప్రభుత్వం ఇచ్చే రుణమాఫీకి అనర్హులుగా ప్రకటించడం అన్యాయమని పేర్కొంటున్నారు. అయితే ఆయా రైతులకు బ్యాంకర్లు చెప్పె సమాధానం సరైనదేనా...! లేక నిబంధనల్లో ఉన్నటువంటి కొన్ని మార్పులు చేసి ఈ రైతులకు కూడా ప్రభుత్వం రుణమాఫీ వర్తింపచేస్తుందా అనేది స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. అదే విధంగా మరికొంత మంది రైతులకు రేషన్‌కార్డు కారణం చూపించి రుణమాఫీ పొందకుండా చేశారని ఆయా రైతులు పేర్కొంటున్నారు. ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు నలుగురు ఉంటే, వారికి వేర్వేగా రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డులు ఉన్నప్పటికి అన్నింటి లోనూ తండ్రి పేరు కామన్‌గా ఉన్నందున ఆ నలుగురిని ఒకే కుటుంబంగా చూసి ఒక్కరికే రుణమాఫీ వర్తింపచేశారని మిగిలిన ముగ్గురికి రుణమాఫీ కాలేదని ఆయా రైతులు అంటున్నారు. ఇది ఇలా ఉంటే బ్యాంకర్లు పంట రుణాలు ఇచ్చే సమయంలో రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకోకుండా ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకున్నారని రుణమాఫీ నిబంధనలకు విషయం రాగానే రేషన్‌కార్డులు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవడం వల్ల సాంకేతికంగా ఇబ్బందులు ఎదురై చాలా మంది రైతులు రుణమాఫీ పొందలేక ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు.

**– సహకార బ్యాంకుల్లో రైతు రుణాలు మాఫీ కాలేదు –**

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన రైతుల రుణాలు మాఫీ కాలేదు. 4 జిల్లాలో కలిపి రుణాలు పొందిన రైతుల సంఖ్య 1లక్ష69 వేల864కాగా మాఫీ కావాల్సిన రుణాలు 908.27కోట్ల వరకు మాఫీ కావా ల్సి ఉంది. ఈ మొత్తం రుణాలు మాఫీ కావాల్సి ఉంది. కాగా లక్షలోపు రుణాల్లో కూడా కేవలం 121 కోట్లు మాత్రమే మాఫీ అయ్యాయి. లక్ష లోపు రుణాలు కలిగిన రైతులు మొత్తం 1లక్ష43వేల327 మంది ఉండగా వారికి సంబంధించి రూ.526కోట్లు మాఫీ కావాల్సి ఉంది. కాగా వీటిల్లో నుంచి కేవలం 37వేల625 మంది రైతులకు గాను రూ.121కోట్లు మాత్రమే రుణమాఫీ జరిగింది. మిగిలిన రైతుల రుణాలన్నీ మాఫీ చేయాలని కోరుతూ ఖమ్మం డిసిసిబి పాలక మండలి వివరాలు తెలియజేస్తూ టెస్కాబ్‌కు లేఖ రాసినట్లు సమాచారం. మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం అర్హత కలిగిన రైతులందరిని మెప్పించే విధంగా అమలు జరగాలని లోపాలన్నింటిని త్వరతిగతిన సరిచేయాలని రైతులు, రైతు సంఘాలు కోరుతున్నాయి.

# ఒకే రోజు 12 కాన్పులు



**ఆసుపత్రి వైద్యులకు ప్రశంసలు...**

**మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులకు ప్రశంసలు**

**ప్రత్యేకంగా వైద్యులను అభినందించిన ఎమ్మెల్యే పాయం, జిల్లా కలెక్టర్, డీసీహెచ్‌ఎస్‌లు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :**
మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఒకే రోజు 12 కాన్పులు జరగ్గా వీరిలో 5 గురికి సాధారణ ప్రసవాలు అయ్యాయి. మరో 7గురికి ఆపరేషన్ చేసి కాన్పులు నిర్వహించారు. ఇందులో 8 మంది మగ పిల్లలు, 4గురు ఆడపిల్లలు జన్మించారు. అందరూ తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారు. మణుగూరు ఏరియా ఆసుపత్రి చరిత్రలో ఒకే రోజు 12 కాన్పులు నిర్వహించిన వైద్యులను జిల్లా కలెక్టర్ జితేష్‌పాటిల్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబుల ప్రశంసలు అందుకున్నారు. ప్రత్యేకంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వైద్యులకు అభినందనలు తెలిపారు. ఆసుపత్రి వైద్యులందరూ ప్రజలకు మంచి సేవలు అందించి ఆసుపత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే సునిల్ మాట్లాడుతూ కాన్పులు నిర్వహించిన 12 మంది తల్లులు వారికి జన్మించిన పిల్లలు అందరూ క్షేమంగా ఉన్నారని అన్నారు. పినపాక ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల మండలాలైన పినపాక, కరకగూడెం, అశ్వాపురం, మణుగూరు మండలాల్లోని పలు గ్రామాల నుండి కాన్పుల కోసం ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో కేవలం గైనాకాలజిస్ట్ , అనస్థీషియా మాత్రమే ఉన్నారని వారి పర్యవేక్షణలోనే కాన్పులు జరిగాయని ఆయన తెలిపారు. ప్రజలు ఆసుపత్రిలో సేవలు వినియోగించుకోవాలని కోరారు.

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి చరిత్రలో ఒకే రోజు తొలిసారిగా 12 కాన్పులు జరిపారు. అందరూ తల్లీబిడ్డలు అందరూ క్షేమంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్‌పాటిల్, డీసీహెచ్‌ఎస్ రవిబాబులు ప్రశంసించారు. ప్రత్యేకంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే అనిల్, డాక్టర్ భవానీ, డాక్టర్ కృష్ణప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ కవిత, లలితాబాయ్, ఓటీ నర్సింగ్ ఆఫీసర్ బేబీ రాణి, కల్పన, లాల్‌ఖాన్‌లను అభినందించారు.

ఇప్పటి వరకు ఏరియా ఆసుపత్రిలో 519 ఆపరేషన్ల ద్వారా 697 సాధారణ కాన్పులు మొత్తం 1215 కాన్పులు జరిగాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునిల్ మజ్నేకర్ తెలిపారు.

# కుతుంబాక సైదులు మృతికి సంతాపం

**41సంవత్సరాలుగా ప్రింటింగ్‌ప్రెస్ రంగంలో పనిచేసిన బాబురావు**



**కార్పొరేషన్, జులై 24,ప్రభాతవార్త:**
గత 41సంవత్సరాలుగా ప్రింటింగ్ ప్రెస్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన కుతుంబాక సైదులు (బాబురావు) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి పలువురు వామపక్ష పార్టీ నేతలు, విద్యార్థి యువజన సంఘాలనాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు సంతాపం తెలియజేశారు. విరంచి పేరుతో ప్లెక్సీ డిజైనర్స్ అండ్ ప్రింటర్స్ సంస్థను స్థాపించి ప్రింటింగ్ ప్రెస్‌తో పాటు ప్లెక్సీల ముద్రించే రంగంలోను ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఖమ్మం జిల్లాతో చుట్టు పక్కల ఉన్న ప్రాంతాల నుంచి కూడా ముఖ్యమంత్రిస్థాయినుంచి మొదలు ఎటువంటి పెద్ద బహిరంగ సభలు జరిగిన ఆయా సభలకు జాతీయ స్థాయి నేతల నుంచి రాష్ట్ర స్థాయి నేతల వరకు వారి ఫోటోలతో ఆకర్షణీయంగా ప్లెక్సీలు ముద్రించడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, రాజకీయ పార్టీల నేతలందరితోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అనారోగ్య కారణంగా ఆయన మృతి చెందడంతో పలువురు నాయకులు ఖమ్మంలోని ఆయన స్వగృహానికి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆదర్శ పాఠశాలలు మిగులు పనులు ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, జులై 24, ప్రభాతవార్త:**
అమ్మ ఆదర్శ పాఠశాలలు మిగులు పనులు ఆగస్టు నెలాఖరులోగా పూర్తయ్యేలా కార్యచరణ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖల వారిగా కేటాయించిన పాఠశాలలు, పనుల పూర్తిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ్వ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 955 పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టగా 508 పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తయినట్లు, 447 పాఠశాలల అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ప్రతి 10రోజులకు ఎన్ని పాఠశాలలు పనులు పూర్తవుతాయో లక్ష్యం పెట్టుకొని తదనుగుణంగా కార్యచరణ చేయాలన్నారు. ఇచ్చిన టైంలైన్‌కు కట్టుబడి పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు అంతర్గతంగా సమీక్షలు చేసుకొని, రోజువారి పనుల పురోగతి జరిగేలా చూడాలన్నారు. పనులు తుది దశలో ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పూర్తయ్యేలా చూడాలన్నారు. పనులు పూర్తయిన పాఠశాలల పనుల నమోదు వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో టిజిఇడబ్ల్యూఐడిసి ద్వారా చేపట్టిన 177 పాఠశాలల అభివృద్ధి పనుల్లో 104 పనులు పూర్తికాగా, 73 పాఠశాలల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇట్టి పనులు పీఆర్ అర్‌అండ్‌బి గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ విభాగాలు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిధులకు ఎలాంటి సమస్యలేదని, పూర్తయిన పనులకు వెంట వెంట ఎంబి రికార్డ్ చేసి. చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్‌అండ్‌బి ఎస్ఇ హేమలత, ఇఇ సిహెచ్ వేణు, పిఆర్‌ఇఇలు వెంకట్‌రెడ్డి, శ్రీరాం కోటి నాయక్, ఖమ్మంనగర పాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ బి.రాజు, విద్యాశాఖ ప్రోగ్రాం అధికారి రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

# నిర్మాణ అనుమతులు త్వరితగతిన ఆమోదించాలి

**- మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

**కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:**



టిఎస్‌బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమే యం లేకుండా త్వరితగతిన ఆమోదించడం జరుగుచున్నదని ఖమ్మంనగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలేఅవుట్ అప్రూవల్ కమిటి సమావేశాన్ని నగరపాలక సంస్థ కమీషనర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 3, సత్తుపల్లి మున్సిపాలిటి పరిధిలో 1, సుడా పరిధిలో 17, ఫైనల్ లే అవుట్ల ఆమోదం కొరకై మొత్తం 21 దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ లే అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా నిబంధనల మేరకు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో లే అవుట్ల ఆమోదం కొరకు రెవిన్యూ, విద్యుత్, ఇరిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీదట 21రోజులోపు అనుమతులను జారీ చేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటి సమావేశంలో ఆమోదించడం జరుగుతుందన్నారు. గ్రీనరి కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లే అవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్దంగా సమగ్ర ప్రణాళికబద్దంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టీసి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఇరిగేషన్ ఇఇ అనన్య, డిసిపి వికాస్ టిపిఓ సాయిరాం, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు జిపిగా బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం లీగల్, జులై 24,ప్రభాతవార్త:**



ఖమ్మంజిల్లా కోర్టు నూతన జిపిగా అయితం రవీంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్‌ను జిపి మర్యాదపూర్వకంగా కలిశారు. జిపిని మర్యాద పూర్వకంగా బార్ ఆసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతనిప్పువెంకట్‌తో పాటు కార్యవర్గ సభ్యులు కలిసి అభినందనలు తెలిపారు.

# రుణమాఫీ డబ్బు రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలి...

**రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి....**

**జెడీఏ ఎం విజయనిర్మల**

*చింతకాని, జూలై 24,, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి రుణమాఫీ డబ్బులను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారి ఎం విజయనిర్మల బుధవారం పేర్కొన్నారు. మండల పరిధిలో నాగులవంచ సొసైటీ డీసీసీబీ బ్యాంకు అధికారులతో ఆమె మాట్లాడుతూ... రైతులకు వచ్చినటువంటి డబ్బులు వారికి ఏలాంటి ఇబ్బందులు కలగకుండా నేరుగా వారి అకౌంట్‌లలో జమ చేసి రుణమాఫీ చేయాలన్నారు. అంతే కాకుండా రైతుల రుణమాఫీ తెలుసుకొనేందుకు మండలంలో ప్రతి రైతు వేదికలలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆగస్టు 15 నాటికి బ్యాంకులో రుణం తీసుకున్న ప్రతి రైతుకు రూ. 2లక్షలు రుణమాఫీ ప్రభుత్వం ఖచ్చితంగా అందిన్నందని, ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రూ. లక్ష రుణమాఫీ రాని రైతులందరూ కూడా రైతు వేదికల దగ్గరికి వెళ్ళి సంబంధిత అధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం రైతు రుణామాఫీ గురించి రైతులతో ముఖాముఖి చర్చలు చర్చించి రుణమాఫీ పొందిన రైతులు వారి యొక్క ఆలోచన విధానాన్ని ప్రభుత్వం చేసిన రుణమాఫీకి మీరు ఏలా స్పందిస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. దీంతో రైతులు రుణమాఫీ పొందిన ప్రతి రైతు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారని వారి ఆనందం వ్యక్తం చేశారన్నారు. జగన్నాదపురం, నాగులవంచ రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రీవెన్‌సను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి పల్లెల నాగయ్య, ఏఈవో హరికృష్ణ, నాగులవంచ సొసైటీ సీఈవో శ్రీనివాసరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఓపెన్‌జిమ్, కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభం

*కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:*
స్థానిక హేమచంద్రాపురంలోని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్‌ను, ఓపెన్ జిమ్‌ను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ప్రారంభించారు. ముందుగా ఈ ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందికి వివిధ సందర్భాల్లో సమావేశమయ్యేందుకు వీలుగా కాన్ఫరెన్స్ హాల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు విభాగానికి చెందిన



అధికారులు, సిబ్బందికి వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, సత్యనారాయణ, నాగరాజు రెడ్డి, జితేందర్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, లాల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తాండ్ర వినోద్‌రావు జన్మదిన వేడుకలు



*కొత్తగూడెం అర్బన్, జూలై 24 - ప్రభాతవార్త:*
బీజేపీ నాయకులు తాండ్ర వినోద్‌రావు జన్మదిన వేడుకలను తెలంగాణ క్రాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్నేహతల సంధ్యలత అనాధాశ్రమంలో వృద్దులకు, చిన్న పిల్లలకు, బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతంలోని అనాథలకు అన్నదానం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో ప్రధాని మోడీ ఆశీస్సులతో తాండ్ర వినోద్‌రావు మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని తెలంగాణ క్రాంతి అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి రాజు, అనీల్, రాకేష్, గణపత్, హేమంత్‌లు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో వికలాంగులకు మొండిచేయి

*కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:*
దేశ వ్యాప్తంగా సుమారు రూ.5 కోట్ల మంది దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులు పెంచకుండా అన్యాయం చేసింది. బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాల్సి ఉంటే 0.025 శాతం మాత్రమే ఉన్నవి. యాకెస్సిబుల్ ఇండియా లాంటి ముఖ్యమైన కార్యక్రమానికి కూడా నిధులు కేటాయింపులు లేవు. నేషనల్ ట్రస్టు ప్రొహిబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఇనిస్టిట్యూట్‌లు లాంటి స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలకు నిధుల కోత విధించారు. నేషనల్ ట్రస్టు ద్వారా అమలవుతున్న అనేక పథకాలు మధ్యలో ఆగిపోయే అవకాశం ఉంది. ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్‌స్కీం నిధులు కేటాయించకపోవడం పెన్షన్‌పై ఆదారపడిన వారికి నిరాశనే మిగిల్చిందన్నారు. కేంద్రప్రభుత్వం బడ్జెట్ సవరణలు చేసి వికలాంగుల సంక్షేమం కోసం 5 శాతం కేటాయించాలని కోరారు.



## నేరాలు-దారుణాలు

### పదవి లేకున్నా.. రహదారికి మరమ్మతులు

### హర్షం వ్యక్తం చేసిన ఆళ్లపాడు గ్రామస్తులు



*బోనకల్, జులై 24, ప్రభాతవార్త*
పదవి లేకున్నా గ్రామస్తుల రహదారి ఇబ్బందులు గుర్తించిన ఆళ్లపాడు మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు మరమ్మతులు చేయించారు. మండలంలోని ఆళ్లపాడు పంచాయతీలో బోనకల్ రహదారిపై గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ వ్యవస్థ లేక గ్రామంలో వీధిలైట్లు, రహదారులు సరిగ్గా లేవు. పారిశుధ్యం కూడా కొరవడి ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ప్రజలు ఇబ్బందుల గుర్తించిన మాజీ జడ్పీటిసి బానోతుకొండ ఆర్థిక సాయంతో కంకర పోసి రహదారి నిర్మాణం చేశారు. రహదారి మరమ్మతుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక సాయం చేసిన బానోతు కొండకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రహదారి మరమ్మతులో మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, గ్రామపెద్దలు బండి నాగేశ్వరరావు, పారాఅ వెంకటేశ్వరుల, బలగాని నాగరాజు, పంచాయతీ సిబ్బంది, అర్వపల్లి తిరుపతి పాల్గొన్నారు.

### శాంతి నిలయంలో కేటిఆర్ జన్మదిన వేడుకలు



*బోనకల్, జులై 24, ప్రభాతవార్త*
బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్ జన్మదిన వేడుకలు మండల కమిటీ ఆధ్వర్యంలో బోనకల్‌లోని శాంతి నిలయంలో బుధవారం నిర్వహించారు. మానసిక దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బానోతు కొండ, రైతుబంధు కమిటీ మాజీ మండలాధ్యక్షులు వేమూరి ప్రసాద్, ఇటుకల శ్రీనివాసరావు, కంచర్ల బాబు, రాజారావు, తేలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### పదవీ విరమణ పొందిన హోంగార్డు ఆఫీసర్‌ను సన్మానించిన ఎస్పీ



*కొత్తగూడెం క్రైం, జూలై 24 - ప్రభాతవార్త:*
పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన హోంగార్డు ఆఫీసర్ ప్రతాప్‌రెడ్డిని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సన్మానించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శాలువకప్పి సత్కరించి వీడ్కోలు పలికారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని సంతోషకరంగా గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హోంగార్డులు నరసింహారావు, ఎంటీవో సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐలు లాల్‌బాబు పాల్గొన్నారు.




# ఇది ప్రజా బడ్జెట్ కాదు .. రాజకీయ బడ్జెట్

**-కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్షతను ఖండిస్తూ సీపీయం ఆధ్వర్యంలో నిరసన**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి, భద్రాచలం ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిందని, కేంద్ర ప్రభుత్వం విధానాలను ఖండిస్తున్నామని భద్రాచలం పట్టణ సీపీయం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఇది ప్రజా బడ్జెట్ కాదని, రాజకీయ బడ్జెట్‌గా ఉందని విమర్శించారు. ఈ బడ్జెట్‌లో దేశం మొత్తం కాకుండా బీజేపీ ప్రభుత్వాన్ని కాపాడే నితీష్‌కుమార్, చంద్రబాబు బడ్జెట్‌గా ఉందని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం అమలు అంశం, తెలంగాణ మాట కూడా ఎత్తకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించడం దారుణమని అన్నారు. రైల్వే కారిడార్, బయ్యారం ఉక్కు, పరిశ్రమ, ఇతర అంశాలపై కేంద్ర బడ్జెట్‌లో మాట్లాడకపోవడంతో తెలంగాణ పట్ల బీజేపీకు ఉన్న తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యక్తమయిందని మండిపడ్డారు. నిత్యం రాముని జపం చేసే బీజేపీకు కేంద్ర బడ్జెట్‌లో దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం ప్రాంత సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. పాండురంగాపురం నుంచి భద్రాచలం వరకు రైల్వేలైన్ నిర్మాణం, 5 పంచాయతీలను తెలంగాణలో కలపాలనే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను కేంద్ర బీజేపీ విస్మరించిందని, ఈ ప్రాంతం పట్ల తీవ్ర




నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిందని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ నుంచి ఎన్నికైన కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు సాధించడంలో విఫలం చెందారని, తెలంగాణ ప్రజలకు ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. ఈ నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజాసంఘాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కారం పుల్లయ్య, ఎం.బీ.నరనఆసరెడ్డి, సీనియర్ నాయకులు జీ.ఎస్.శంకర్‌రావు, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీ, బందారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, నాదెళ్ళ లీలావతి, డీ.సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ స్టేట్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్, భద్రాచలం నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు పిలకా వెంకటరమణారెడ్డిలు బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న బీజేపీకు 8 ఎంపీ సీట్లు ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, బడ్జెట్‌లో బయ్యారం కర్మాగారానికి, కాచీపేట కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు ఎత్తిపోతల పథకం, తదితర పథకాలకు నిధులు కేటాయించకపోవడం తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. కేవలం ఒకరిద్దరి మెప్పు కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించారని, ప్రధాని నరేంద్రమోడీ తన పదవిని కాపాడుకోవడానికి ఇతర రాష్ట్రాలకు బడ్జెట్‌లోనిధులు కేటాయించి, తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేశారని వారు దుయ్యబట్టారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన సంబురాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారక రామారావు జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు మానె రామకృష్ణ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అగ్రగామిగా నిలవడంలో కేటీఆర్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు అకోజు సునీల్‌కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, కావూరి సీతామహాలక్ష్మి, లంకపల్లి విశ్వనాథ్, ఐనాల రామకృష్ణ, అంబటి కర్ర, కృష్ణ, మూరల దానియేలు ప్రదీప్, మాచర్ల రంజిత్, పితాని భాను, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామమైన కుర్నపల్లిలో వైద్యశిభిరం

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం సత్యనారాయణపురం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న మారుమూల గ్రామమైన కుర్నపల్లిలో డా.దివ్య నయన బుధవారం వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. నలుగురుజ్వర పీడితులకు రక్తపరీక్ష చేసి, మలేరియా లేదని నిర్ధారణ చేసి చికిత్స అందించారు. 80 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగిందని, నీటి నిల్వలు లేకుండా చూడాలని, అందరూ తప్పనిసరిగా దోమతెరలు కట్టుకోవాలని, జ్వరం వచ్చిన వెంటనే ఆశా రక్తపూతలు తీసి, ఆసుపత్రికి పంపించాలని ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎంవో సత్యనారాయణ, హెచ్‌ఈవో బాబురావు, హెల్త్ అసిస్టెంట్ వేణు, కవి, ఆశా కార్యకర్త కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి జూలై 16న మరణించారని, ఈ నెల 28న ఖమ్మంలో జరిగే రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కెచ్చెల రంగారావు బుధవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ .. చంద్రశేఖర్ భారత విప్లవ ఉద్యమానికి ఎంతో కృషి చేశాడని అన్నారు. అనంతరం భద్రాచలంలోని పార్టీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకురాలు కల్పన, డివిజన్ నాయకులు సాయన్న, శివ, మహేశ్వరి, కుమారి విజయమ్మ, షకీరా, కృష్ణవేణి, ఫిర్దౌస్, రమ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు విధుల పట్ల నిబద్ధతతో ఉండాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఆర్టీసీ డ్రైవర్లు విధుల పట్ల నిబద్ధతతో ఉండాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కిషన్‌రావు అన్నారు. మంగళవారం ఆర్టీసీ ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా డిపో మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ప్రారంభ వేడుకలో ఎంవీఐ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. డ్రైవర్లు విధులకు వచ్చేటప్పుడు మానసిక ప్రశాంతతో రావాలని, డ్యూటీకు అర్ధగంట ముందుగా వచ్చి తమ బస్సులను పరిశీలించుకోవాలని, ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించి డ్రైవింగ్ చేయాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. భద్రాచలం డిపోను రాబోయే కాలంలో ప్రమాదాలు లేని డిపోగా తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ మధ్యకాలంలో మోటార్ సైకిల్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని గమనిస్తూ డ్రైవింగ్ చేస్తే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చునని, ఆర్టీసీలో డ్రైవర్‌లదే ముఖ్య పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ మేనేజర్ అల్లం నాగేశ్వరరావు, డ్రైవర్లు, మెకానిక్ సిబ్బంది, తదితర ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ముంపు నుంచి ఏఎంసీ కాలనీను రక్షించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



గోదావరి వరద ముంపు నుంచి ఏఎంసీ కాలనీను రక్షించాలని సీపీయం పార్టీ పట్టణ కమిటీ అధికారులకు విజ్ఞప్తి చేసింది. మంగళవారం ఏఎంసీ కాలనీలో చేరిన వరద ప్రాంతాన్ని సీపీయం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు మాట్లాడుతూ .. కరకట్ట స్లూయిస్‌లు లీక్ అవ్వడంతో వచ్చిన వరద, పట్టణంలో నుంచి వస్తున్న వర్షపు నీటి వరద కారణంగా ఏఎంసీ కాలనీ శివారు కుటుంబాల వద్దకు నీరు చేరిందని అన్నారు. ఇంకా వర్షాలు పడినా, గోదావరి పెరిగినా కాలనీ ముంపు గురయ్యే ప్రమాదం ఉందని తక్షణమే అదికారులు స్పందించి ముంపుకు గురి కాకుండా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా కాలనీ చుటూన వరద నీరు చేరి ఉండడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. కరకట్ట స్లూయిస్ లీకు ద్వారా వస్తున్న వరదను మోటార్ల ద్వారా తోడి కాలనీ ముంపుకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే ఏఎంసీ కాలనీలో అంటురోగాలు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లాలని, మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు పుస్తెల జ్యోతి, శాఖ కార్యదర్శి అల్లాడ సత్యవతి, పార్టీ సభ్యులు సీత, రమాదేవి, కృష్ణవేణి, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం తహసిల్దార్‌గా మణీధర్ బాధ్యతలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం నూతన తహసిల్దార్‌గా ఏ.మణిధర్ బుధవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. దుమ్ముగూడెం తహసిల్దార్‌గా పనిచేసిన చంద్రశేఖర్ సిద్దిపేట జిల్లాకు బదిలీ కావడంతో డీటీగా పనిచేస్తున్న మణిధర్‌కు తహసిల్దార్‌గా ఉన్నతాధికారులు పూర్తి బాధ్యతలను చేపట్టాలని ఆదేశించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.

# రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలి: బీఆర్ఎస్

**- పహనీల ద్వారా తీసుకున్న రుణాలను కూడా రద్దు చేయాలి**
**- రెవెన్యూ కార్యాలయం ఎదురుగా బీఆర్ఎస్ నిరసన**



*చంద్రుగొండ, జూలై 24 - ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని చంద్రుగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారా వెంకటేశ్వరారవు (బాబు) డిమాండ్ చేశారు. బుధవారం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వదనద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే అక్బర్‌బాబాకు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత నియోజకవర్గ ఇంచార్జి మెచ్చ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రైతుల పక్షాన నిరసన కార్యక్రమం చేపట్టారు. పంటలను మాఫీ పట్టాదారు పాస్‌పుస్తకంతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టాదారు పుస్తకాలు లేని ఎంతో మంది సన్న, చిన్నకారు రైతులు పహనీలు ద్వారా రుణాలు పొందారని, అలాంటి వారికి రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ మండల ఉపాధనయక్షుడు ఉన్నం నాగరాజు, నరుకుల్ల అప్పాజీ, పాండ్ల అంజన్నరావు, కేలోత్ శ్రీనివాస్ నాయక్, మల్లెం వెంకటేశ్వర్లు, జానకీ రాములు, ఉగ్గం శ్రీను, చోటు, ఎలమందల లక్ష్మణరావు, పటేల్, తంబళ్ల మంగయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు చిల్లు...

**- చిన్నపాటి వర్షాలకే కురుస్తున్న ఇళ్లు**
**- సదుపాయాలు లేక సతమతమవుతున్న లబ్ధిదారులు**
**- ఖాళీ చేసి వెళ్లి పోతామని నిరసన**







*చంద్రుగొండ, జూలై 24 - ప్రభాతవార్త:* పేరుకు మాత్రమే అవి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు... బయటి నుంచి చూస్తే అబ్బా ఎంత అందంగా ఉన్నాయి ఇళ్లు... పేద ప్రజల కోసం సర్కార్ మంచి ఇళ్లనే కట్టి ఇచ్చింది... ఇక వారికి ఢోకా లేదు అన్నట్లుగా అనుకుంటే పొరపాటే. ఎందుకుంటే వేసవి కాలంలో, చలికాలంలో ఇళ్లను చూడటం కాదు... వర్షాకాలంలో వచ్చి మా ఇళ్లను చూడటం అసలు విషయం బయట పడుతుంది... డబుల్‌బెడ్‌రూం ఇళ్ల బండారం బయట పడుతుందని నివసిస్తున్న వారు చెప్పకనే చెప్తున్నారు.

మండల కేంద్రమైన చంద్రుగొండ శివారు తిప్పనపల్లి వాగు వద్ద నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లన్నీ కురుస్తున్నాయని లబ్దిదారులు లబోదిబోమంటున్నారు. అప్పటి ప్రభుత్వం పేదల కోసం ఇక్కడ 40 ఇళ్లను నిర్మించింది. ఈ ప్రాంతంలో నిర్మాణాలే వివాదాస్పదం అయ్యాయి. లబ్దిదారులకు కేటాయించిన ఇళ్లు వర్షాలకు పూర్తిగా కురుస్తుండటంతో లబ్దిదారులు లబోదిబోమంటున్నారు. తాగునీటి సదుపాయం లేదని, విద్యుత్ సరఫరా అంతంతమాత్రంగానే ఉందని, బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల మధ్యలో ఉన్న రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని, కురుస్తున్న ఇళ్లపై ప్లాస్టిక్ కవర్లు వేసుకోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొని ఇళ్లకు మరమ్మతులు చేయించడంతో పాటు సదుపాయాలు కల్పించాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## ఇనుప విద్యుత్ స్తంభాలతో ఆందోళన

*కొత్తగూడెం టౌన్, జూలై24 - ప్రభాతవార్త:* ఇనుప విద్యుత్ స్తంభాలతో పొంచి ఉన్న ప్రమాదంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రామవరం మార్కెట్ ఏరియాలో విద్యుత్ సరఫరాకు దశాబ్దాల క్రితం ఇనుప స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ లైన్లను . కాలానుగుణ మార్పులతో అవి తుప్పు పట్టి అవసాన దశకు చేరుకున్నాయి. వర్షాలు కురిసినప్పుడు విద్యుత్‌షాక్ తగిలే ఆస్కారముందని, వాటిని మార్చాలని మార్కెట్ వర్గాలు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. నిత్యం జనంతో రద్దీగా ఉండే ప్రాంతమవడం, నష్టం చోటు చేసుకోకముందే అధికారులు సమస్యను పరిష్కరించాలని కొరుతున్నారు.

## ఇనుప విద్యుత్ స్తంభాలతో పొంచి ఉన్న ప్రమాదం

*కొత్తగూడెం టౌన్, జూలై24 - ప్రభాతవార్త:*



నిత్యం జనంతో రద్దీగా ఉండే మార్కెట్ ఏరియాలో ఇనుప విద్యుత్ స్తంభాలు స్థానికులకు ఆందోళనను కలిగిస్తున్నాయి. రామవరం మార్కెట్ ఏరియాలో విద్యుత్ సరఫరాకు అనేక దశాబ్దాల క్రితం ఇనుప స్తంభాల ఏర్పాటు చేసి, విద్యుత్‌లైన్లు వేశారు. కాలానుగుణ మార్పులతో ప్రస్తుతం అవి తుప్పు పట్టి ప్రమాదకరంగా పరిణమించాయి. వర్షాల సమయంలో వాటి వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉండటంతో మార్కెట్ వర్గాలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. నిత్యం జనంతో రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో సమస్య కాస్తా ప్రమాదంగా పరిణమించకముందే అధికారులు ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

## నూతన ఎస్సైను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



*చంద్రుగొండ, జూలై 24 - ప్రభాతవార్త:* చంద్రుగొండ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గంజి స్వప్నను బుధవారం చంద్రుగొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమ పదవీ కాలంలో మండల ప్రజల మన్ననలు పొంది ఉతనతమ అధికారిణిగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గానుగపాడు సొసైటీ డైరెక్టర్, మండల ఉపాధ్యక్షుడు ఉన్నం నాగరాజు, మేడా మోహన్‌రావు, నరుకుల్ల అప్పాజీ, పాండ్ల అంజన్‌రావు, కేలోత్ శ్రీనివాస్ నాయక్, మల్లెం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



*చంద్రుగొండ, జూలై 24 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కేటీఆర్ రాష్ట్ర ఐటీ శాఖామంత్రిగా పనిచేసిన సమయంలో ఎంతో మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి యువతలో ఐకాన్‌గా నిలిచారని, అదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో కూడా మరిన్ని పదవులు అలంకరించి రాష్ట్ర ప్రజల తరపున నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు వెంకటనారాయణ, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ మండల ఉపాధ్యక్షుడు ఉన్నం నాగరాజు, జిల్లా నాయకుడు మేడా మోహన్‌రావు, మండల రైతు సంఘం నాయకులు నరుకుల్ల అప్పాజీ, పాండ్ల అంజన్నరావు, కేలోత్ శ్రీనివాస్ నాయక్‌లు పాల్గొన్నారు.

## వరదల్లో రక్షణకు సమయస్ఫూర్తీ అవసరం



*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై24 - ప్రభాతవార్త:* వరదల సమయాల్లో రక్షణకు సమయస్ఫూర్తీ అవసరమని ఎన్‌డీఆర్‌ఎఫ్ పదోబెటాలియన్ ఇన్సిపెక్టర్ ఉపేంద్రకుమార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో వరదల సమయంలో వ్యవహరించాల్సిన విధానాలపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్సిపెక్టర్ మాట్లాడుతు వడగళ్ల వాన, కుంభవృష్టి, బలమైనగాలులు, వరదల సమయంలో చేయాల్సినవి, చేయకూడని పనులపై విద్యార్థులకు అవగాహనను కల్పించారు. వరదల్లో చిక్కుకునే వారిని ఎలా రక్షించాలో వివరించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులకు మరింత మెరుగైన శిక్షణను అందిస్తామన్నారు.

## జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వితరణ

*పాల్వంచ టౌన్, జూలై 24 - ప్రభాతవార్త:* పాల్వంచ జనహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం వైకుంతధామంలో ఉంటున్న మహిళా కాటికాపరి ముత్యాల అరుణకు రూ.5 వేలు నగదుతో పాటు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. అరుణకి కాటికాపరి పనే జీవన ఆధారం తను బ్రతుకుతూ మరో 10 మంది అనాథ పిల్లని అక్కున చేర్చుకొని వారిని కూడా పోషిస్తుందని, అలాంటి వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతో జనహిత ఫౌండేషన్ టీమ్ సభ్యుల సహకారంతో మహిళ కాటికాపరికి సహాయం చేయడం జరిగిందన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ నీటిని ఎజెన్సీ మండలాలకు ఇవ్వాలి



ఆళ్ళపల్లి జులై 24 ప్రభాతవార్త:
సీతరామ ప్రాజెక్ట్ జలాలు మొదటి ప్రధాన్యత ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని అఖిల భారత రైతేకూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సురేష్ అన్నారు.బుదవారం మండలకేంద్రంలో సీపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ మండల నాయుకులు బత్తిని సత్యం ఆద్వర్యంలో రెవిన్యూ కార్యలయంలో వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 2016లో సీతరామ ప్రాజెక్ట్ ఎర్పాటు చేసిందని గిరిజన మండలాలకు సీతరామ ప్రాజెక్ట్ జలాల కాల్వలను ఎర్పాటు చేసి పంపించాలనే చిత్రీకరణ చేయడంతో ఆ ప్రాజెక్ట్ రూపు రేఖలను మార్చి ఆ ప్రాజెక్ట్ రిజర్వాయర్‌ను విస్మరించి నాగార్జున సాగర్ పాత ఆయకట్టు కోసమే సీతరామ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారని వారు అన్నారు.ఆదివాసి మండలాలకు రైతులకు అన్యాం జరగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమీని ఎజెన్సీ మండలాలకు సాగునీరు అందించే విదంగా చర్యలుతీసుకోవాలని వారు ప్రభుత్వాని డిమాండు చేస్తున్నామని అన్నారు.సాగునీరు రాని ఎడల రైతులు ఉద్యమించడానికి కూడ వెనక ఆడరని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయుకులు పూనెం రంగన్న అటికంశేఖర్,పివైఎల్ జిల్లా నాయుకులు లాజర్,ఉప్పలయ్య లక్ష్మన్.వీర భద్రం,సుభద్ర తదితరులు పాల్గోన్నారు.

# కార్యదర్శుల సేవలు మరువలేనివి : బత్తిన



ఆళ్ళపల్లి జులై 24 ప్రభాతవార్త:
బదిలీలపై వెళ్తున్న కార్యదర్శుల సేవలు మరువలేనివని ఇన్‌చార్జ్ ఎంపిడీఓ బత్తిన శ్రీనువాస్ అన్నారు.బుదవారం వారు విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనల ప్రకారం ఈ మండలం నుండి వివిద మండాలాలకు బదిలి అయిన సందర్బంగా కార్యదర్శుల రిలీవ్ చేయటం జరిగిందని అన్నారు. తెలంగాణ సాదించుకున్నాక ప్రజలకు అతి దగ్గరలో ప్రజపాలన అందేలా నూతన మండలాలు గ్రామపంచాతీలను ఎర్పాటు చేసింది దానిలొ భాగంగా ఆని న్న గ్రామపంచాయితీలకు కార్యదర్శులు ఎర్పాటు చేయడంతో 2019సంవత్స రంలో నూతన గ్రామపంచాయితీలకు రాయిపాడు,రాఘుపురం అడివిరామారం,పెద్ద వెంకటాపురం పంచాయితీల కార్యదర్శుల ఎం రమేష్,ఎం వెంకటేష్,సతీష్,జీవన్ వీరు ఐదు సంవత్సరాలుగా పనిచేశారని ముఖ్యంగా వీరు కరోన సమయంలో వీరుచేసిన సేవలు అమోఘమని పంచాయితీలలో వీరు పాత్ర కీలకమని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అవగాన కల్పిస్తూ ప్రజల వద్ద పాలన ప్రజాప్రతినిదులతో కలిసి మమేకమై పనిచేశారని వారన్నారు.వీరు ఈ మండలంలో ఎలా ప్రజలకు సేవలు అందించారో మీరు బదిలీలపై వెళ్లిన పంచాయితీలలో మంచిపేరు తెచ్చుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండలపరిషత్ అధికారులు కార్యదర్శులు పాల్గోన్నారు.

# కేంద్ర బడ్జెట్ తెలంగాణకు మొండిచేయి : కొత్వాల

పాల్వంచ, జూలై 24 - ప్రభాతవార్త:



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపిందని ఉమ్మడి ఖమ్మం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజలను నిరాశపర్చిందని, బడ్జెట్ పట్ల అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగస్తులు అసంతృప్తి చెందారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన 2 గంటల ప్రసంగంలో తెలంగాణ ఊసే ఎత్తలేదని కొత్వాల అన్నారు. తెలంగాణకు హామీ ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలకు నిధులు కటాయించలేదని అన్నారు. ఈ బడ్జెట్‌లో మోడీ తెలంగాణపై ఉన్న ద్వేషానికి తార్కాణం అన్నారు.

# ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేసిన జెడ్పీ చైర్మన్



కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:
పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తూ మరణించిన కుటుంబ సభ్యులవారసులుగా వారికి నష్టపరిహారం రావాల్సి యున్న ప్రభుత్వ ఉద్యోగం కోసం ధరఖాస్తు చేసుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థిని శాంతిపురి జయశ్రీకి ఆమె విద్యార్హత మేరకు పినపాక హైస్కూల్‌లో నైట్ వాచ్‌మెన్‌గా నియమిస్తూ జెడ్పీ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ చేతుల మీదుగా నియా మక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిం టెండెంటన అరుణ, సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ నయీముద్దీన్, చైర్మన్ క్యాంపు క్లర్క్ వై.శ్రీకాంత్‌రెడ్డి, ఇనుపాక ఎంపీడీవో రామకృష్ణలు పాల్గొన్నారు.



# పెద్దవాగు ప్రాజెక్టు రైతుబాధితులను ఆదుకోవాలి

కొత్తగూడెం టౌన్, జూలై 24 - ప్రభాతవార్త:
అశ్వారావుపేట పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడి పంటలు పంటపొలాలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంఘ ప్రతినిధి బృందం ఐడీవోసీలో సంబంధిత జిల్లా అధికారులను కలిసి వినతి పత్రం అందించారు. ప్రాజెక్టుకు గండి పడిన ఘటనలో సుమారు 16,500 ఎకరాల మేర రైతులు తమ పంటలను నష్టపోయారని, భూముల్లో ఇసుక మేటలు వేయడంతో సాగుకు పనికిరాకుండా పోయాయన్నారు. ప్రాజెక్టుకు గండి పడటానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, శనిగరపు శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, పాషాలు పాల్గొన్నారు.



# జిన్నెలగూడెం గ్రామంలో హెల్త్ క్యాంప్

ఆళ్లపల్లి జులై 24ప్రభాతవార్త:
మండలకేంద్రంలో సీజనల్ వ్యాదులు ప్రబలుతున్న నేపథ్యంలో మర్కోడు పంచాయితీ జిన్నెలగూడెంలో విజ్వరాలు వస్తున్నాయని తెలయడంతో బుదవారం వైద్యదికారి రేవంత్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు ప్రతి ఇంటికి వెల్లి జ్వరాలు వచ్చిన రోగులకు టెస్టులు చెయగా మలేరియా టైపాయడ్ రాలేదని నలుగురికి మాత్రమే జ్వరాలు వచ్చాయని అన్నారు. ఈ వర్షకాలంలోతాగే నీరు కల్సితంగా మారుతున్నదని కాచి చల్లార్చిన నీరు తాగలని వాతవరణంలో మార్పులు వలన రోగాలు వచ్చె అవకాశం ఉన్నదని తగు జాగ్రత్తలు పాటించాలని వ్యాదుల కాలంలో మలేరియ టైపాయిడ్ వంటి వ్యాదులు సోకినప్పుడు తీసుకునే అహరంలో జాగ్రత్తలు పాటించాలని వారన్నారు. గ్రామస్తులకు అరోగ్యపరమైన అంశాలపై అవగాహన కల్పించామని ఇండ్లల్లో నీటిని నిల్వలేకండా పరిసరాలు పరిశుబ్రంగా ఉంచుకోవాలని బావిలలో ఉండే నీరు కల్సితంగా మారడం వలన రోగాలు వచ్చేఅవకావశం ఉందని గ్రామపంచాయితీ సిబ్బందితో బ్లీచింగ్ పొడర్‌ను కల్పించామని అన్నారు. ఎమైన జ్వరాలు వస్తె వైద్యశాలలో అన్ని టెస్టులు ఉన్నాయని ప్రవేటు




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



లక్ష్మీదేవిపల్లి, జూలై 24 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర అభివృద్దే ఏకైక ఆశయంగా ప్రతినిధ్యం ప్రజాక్షేత్రంలో కదం తొక్కుతున్న కార్యదక్షుడు కేటీఆర్ జన్మదినం సందర్భంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ గడ్డపైన కాదు... విశ్వవేదికలపై కూడా వెలిగిన ఈ వేడుచుక్క అని నాయకులు కొనియాడారు. మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మున్నీర్, అన్వర్‌పాషా, శేషాద్రి వినోద్, కోరం చంద్రశేఖర్, బానోత్ రవి, తాడూరి రజాక్, బానోత్ చిన్న, ఇక్బాల్, నక్క మధు, పొగాకు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలపై సీఎండీకి వినతి



పాల్వంచ, జూలై 24 - ప్రభాతవార్త:
విద్యుత్ కార్మికుల సమస్యలపై టీజీ జెన్కో, టీజీ ట్రాన్స్ సీఎండీకి వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు ఆధ్వర్యంలో బుధవారం సీఎండీ రోనాల్డ్ రోస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మొక్కను బహుకరించారు. విద్యుత్ కార్మికుల సమస్యలను విన్నవించారు. కేటీపీఎస్‌లోని వైద్యశాలలో డిజిటల్ ఎక్స్‌రే విధానాన్ని రూపొందించాలని, అధునాతనమైన లేబరేటరీ ఆధునీకరించాలని, ముగ్గురు వైద్యులను నియమించాలని కోరారు. అతి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని సీఎండీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి, సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, పుల్లారావు, శ్రీధర్, స్వామిలు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



కొత్తగూడెం, జూలై 24 - ప్రభాతవార్త:
రామవరంలోని టీబీజీకేఎస్ ప్రాంతీయ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఉద్యమ నాయకుడిగా ప్రజాప్రస్తానం ఓటమెరుగని జననేతగా పేరు సుస్థిరం ఆలోచనలో నిత్య నూతనం ఆచరణలో అద్వితీయ చిరునవ్వుల తేజం ఉట్టిపడే నిలువెత్తు రాజసం, చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం అని కొనియాడారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, కూసన వీరభద్రం, గడప రాజయ్య, కాగితపు విజయ్‌కుమార్, వాసికర్ల కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, రాసబోయిన గణేష్, సూర్యనారాయణ, సూరజ్, తిరుపతి, ఖాజాబక్ష్ తదితరులు పాల్గొన్నారు.

# జేవీఆర్ కళాశాలకు అటానమస్ హోదా

### సత్తుపల్లి ప్రాంతానికి

### "ఆణిముత్యం" జేవీఆర్ కళాశాల



*సత్తుపల్లి, జూలై 24, ప్రభాతవార్త:*

సత్తుపల్లి చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు విద్యావకాశాలను అందించి ఎంతో మందిని ఉన్నత స్థాయిలో తీర్చి దిద్దిన సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆణిముత్యంగా నిలిచింది. దాదాపు 4 దశాబ్దాల క్రితం ఆనాడు సర్దార్ జలగం వెంగళరావు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ పరిసర ప్రాంత ప్రజలకు విద్యా వ్యవస్థ అవసరమని దృష్టిలో పెట్టుకొని ఆనాడు నిర్మించడం జరిగింది. ఇట్టి కళాశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులు నేడు రాజకీయంగా, ఉద్యోగ, వ్యాపార తదితర రంగాల్లో ప్రత్యేక ఉన్నత మైన హోదాల్లో జీవిస్తున్నారు. ఎంతో మందికి విద్యా బుద్ధులు నేర్పించిన సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు యూనివర్సిటి గ్రాడ్స్ కమిషన్ (యుజిసి) బుధవారం అటానమస్ (స్వయంప్రతిపత్తి) హోదాను ప్రకటించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె. విజయ్ కుమార్ పత్రికలకు తెలిపారు. ఈ కళాశాలను 1976 లో స్థాపించి గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు చేరువలో ఆధునిక ప్రయోగ శాలలు, పిహెచ్‌డి సుదీర్ఘ అనుభవం కలిగిన పీహెచ్‌డి, నెట్, సెట్ కలిగిన అధ్యాపకులు జాబ్ డ్రైవ్‌ను నిర్వహిస్తూ, పరిశోధన మరియు ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తూ జాతీయ స్థాయిలో 2022లో న్యాక్ ఎ గ్రేడ్ సాధించింది. సత్తుపల్లి పరిసర గ్రామాల్లో ఎంతో మంది పేద విద్యార్థలకు సైతం ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది. ఈ అటానమస్ హోదా ద్వారా కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యా నైపుణ్యాలను మెరుగు పరచడం, సంస్థాగత నైపుణ్యాన్ని పెంపొందిచడం కోసం దోహదపడుతుంది. ఇండస్ట్రీ, మార్కెట్‌కు అనుగుణంగా కొత్త కోర్సులైన డిప్లొమో, డిగ్రీ, పీజీ కోర్సులు సర్టిఫికెట్ కోర్సులు స్వయంగా రూపొందించుకునే అవకాశం కలిగి ఉంటుందని కళాకశాలక ప్రిన్సిపల్ డా. విజయ్‌కుమార్ తెలిపారు. అటానమస్ దిశగా ప్రోత్సాహించిన ఉన్నత విద్యా కమిషనర్ ఎ. దేవసేన ఐఏఎస్, జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ రాజేందర్‌సింగ్, జి. యాదగిరి, ఏజీవో పి. బాలభాస్కర్, కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ మరియు రిజిస్ట్రార్లకు ప్రిన్సిపల్ అధ్యాపకేతర బృంధం మరియు విద్యార్థినీ, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో కళాల స్థాఫించి 50 ఏళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా అటానమస్ హోదాను సాధించడం పట్ల విద్యార్థినీ, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# సీఎం సహకారంతో సర్వీస్ రూల్స్ సాధిస్తాం

### పీఆర్‌టియు రాష్ట్ర సీనియన్

### నాయకులు చిత్తులూరి



*వేంసూరు, జూలై 24, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్నటువంటి ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పీఆర్‌టియు సాధించేందుకు కృషి చేస్తామని పీఆర్‌టియు రాష్ట్ర సీనియర్ నాయకులు, మాస పత్రిక సబ్ ఎడిటర్ చిత్తులూరి ప్రసాద్ అన్నారు. బుధవారం వేంసూరు పిఆర్‌టియు మండల శాఖ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అడసర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్తులూరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 20 వేల మంది ఉపాధ్యాయులకు పధోన్నతులు, 34 వేల మందికి బధిలీలు నిర్వహించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తె లియజేశారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్‌లేక పోవడం వల్ల ఎంఈఓలుగా, డైట్ కళాశాలల, జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా ఉపాధ్యాయులు పదోన్నతులు పొందలేకపోతున్నారన్నారు. ఈ విషయంలో ప్రతి స్తంభనను తొలగించాలని సీఎంను అభ్యర్థించగా తక్షణమే స్పందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా సిఎంఓ అధికారి మాణిక్‌రావును ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఫెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని, 50 పిట్మెంట్‌లో నూతన పీఆర్‌సిని ప్రకటించాలని,సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని కోరారు. పాఠశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్మికులను నియమించాలని, 11,12 జీవోలను సవరించి 10 ప్రాథమిక ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలశాఖ అధ్యక్షులు చింతా కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మణాచారి, జిల్లా ఉపాధ్యక్షులు దమ్మలపాటి రవి కుమార్, మండల నాయకులు వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, సోమేశ్వరరావు, భూపాల్, రామాంజనేయులు, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలుకై

# ఐక్య పోరాటాలకు సిద్ధం కండి

*పెనుబల్లి, జూలై 24, ప్రభాతవార్త*

వ్యవసాయ కూలి రేట్లు పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలుకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మెరుగు సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం పెనుబల్లి ఆర్‌కె ఫంక్షన్‌హాల్‌లో మండల వ్యవసాయ కార్మికుల సంఘం అధ్యక్షులు గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు రెండు రెక్కల ఆస్తిగా చెమట చుక్కలే పెట్టుబడిగా భూమిపై పనిచేస్తూ పంటలు పండిస్తూ సమాజంలో అందరిగా ఆహారాన్ని అందిస్తూ వారు మాత్రం అర్ధాకలితో జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంబంధించి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధి సమస్యలపై, కూలీ రేట్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాల అమలు చేయాలని కోరుతూ గ్రామ స్థాయి చైతన్య పూర్తైన ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు, దశల వారీగా అన్ని ప్రజా సంఘాలను కలుపుకుని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ఈ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం చేసినట్లు వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చలమాల విఠల్‌రావు, గౌడ సంఘం నాయకులు వంగా గిరిజాపతిరావు, మల్లెల శ్రీనివాసరావు, వంగా నిరంజన్, నాయకపోడు జిల్లా నాయకులు రాసా శ్రీను, దత్తు శ్రీనివాస్, రజక సంఘం జిల్లా నాయకులు పంతంగి వెంకటేశ్వరరావు, యాదవ సంఘం మండల నాయకులు నూనె గాంధి, ప్రజా సంఘాల నాయకులు గుడిమెట్ల బాబు, అప్పారావు, కండ సత్యం, చావాల నేలమ్మ, గరిడేపల్లి లక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షులు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఆర్టీసి ముఠా మేస్త్రీ ధర్మలు మృతి

*సత్తుపల్లి, జూలై 24, ప్రభాతవార్త:*



సత్తుపల్లి ఆర్టీసి బస్టాండ్‌లో ముఠామేస్త్రిగా పని చేస్తున్న కర్నాటి ధర్మలు బుధవారం గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కాలనికి చెందిన కర్నాటి ధర్మలు మృతి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్ ఆయన స్వగృహానికి వెళ్లి మృతదేహానికి పూల పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధర్మలు తెలుగుదేశంపార్టీ నాయకుడిగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుళ్లకు వీరభిమానిగా చలామానమవుతూ ఉండేవారు. ధర్మలు ఆకస్మికంగా మృతి చెందడం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు సైతం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

### నివాళ్లు అర్పించిన మున్సిపల్ చైర్మన్ :



ఎన్నో ఏళ్ల తరబడి ఆర్టీసీలో ముఠా మేస్త్రిగా ప ని చేస్తున్న కర్నాటి ధర్మలు గుండె పోటుతో మృతి చెందిన సమాచారం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కౌన్సిలర్ షేక్ చాంద్‌పాషాలు బుధవారం ఆయన స్వగృహానికి పార్థీవదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ధర్మలు కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మారుజాతి కలప రవాణాలో ఆమ్యామ్యాలు..?

**సెటిల్ చేస్తున్న బ్రోకర్లు**

**రోజువారీ వసూళ్ళకు పాల్పడుతున్న నకిలీలు**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**దమ్మపేట రూరల్ ,జూలై 24 ప్రభాతవార్త :**

పెంచుకున్న చెట్లను సైతం నరకడానికి తప్పనిసరిగ్గా అటవీశాఖాధికారుల అనుమతులు కావాల్సి ఉంటుంది. అటువంటిది వయసుడిగిన జీడిమామిడి, మామిడి చెట్లను ఎకరాలకు ఎకరాల విస్తీర్ణంలో అక్రమార్కులు, దళారులు అడ్డంగా నరుకుతూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారంటే అధికారులకు తెలియకుండానే జరుగుతుందా..? లేక నెలసరి లేదా రోజువారీ మామూళ్ళ మత్తులో జోగుతున్నారా...? అనే ప్రశ్నలు సామాన్య ప్రజలను వేధిస్తున్నాయి. మండలంలో అనేక చెట్లను ప్రతిరోజూ నరుకుతూ ఎకరాల విస్తీర్ణాన్ని ఎటువంటి వృక్షాలు లేకుండా శూన్యంగా చేస్తున్నారు. నరికిన కలపను అధిక ధరలకు ప్రక్కనే ఉన్న ఆంధ్రా ప్రాంతానికి యదేశ్చగా తరలిస్తున్నారు. పంచాయితీలో ఉండే కార్యదర్శుల నుండి అటవీశాఖ లో ఉన్న సంబంధిత గార్డుల వరకు, సెక్షన్ ఆఫీసర్ల నుండి తప్పనిసరిగ్గా అనుమతి పత్రాలు పొంది ఉండాలనే నిబంధనలు ఉండనే ఉంటాయి. వాటికి తోడుగా వాల్టా చట్టం పరిదిలోని అనుమతులు కూడా తప్పనిసరిగ్గా ఉండాలి. కానీ ఏజెన్సీలలో ఈ చట్టాలు అసలు అమలుకే లేవు.



కాసులు ఉంటే ఏదైనా సాధ్యమనే సిద్ధాంతం ఒక్కటే ఈ ప్రాంతంలో అమలులో ఉన్న చట్టం అన్నట్లుగా ఉంది. ఇలా జరగుతుండటానికి ప్రధాన కారకులు ముఖ్యంగా అటవీశాఖ అధికారులే అంటూ మండలంలోని పలు సంఘాల నాయకులు అభిప్రాయ పడుతున్నారు. ఏదేని రైతు తన స్వంత వ్యవసాయ భూమిలో పెంచుకున్న చెట్లను తొగించడానికే అనేక రకాల అనుమతులు కావాల్సి ఉంటుంది. భూమి యొక్క స్వభావ తీరు, రైతు పట్టాలను పరిశీలన చేయడానికి రెవిన్యూ శాఖ, అది ఏ పంచాయితీ పరిదిలో ఉంటుందో నిర్ధారణ చేయడానికి పంచాయితీ కార్యదర్శి, అటు తర్వాత తొలగించవలసిన చెట్లు యొక్క వయస్సు ను నిర్ధారించి, వాటికి ఏ మేరకు అటవీశాఖ వారికి జరిమానా చెల్లించాలనేది నిర్ణయించేందుకు అటవీశాఖ అధికారులు, ట్రాన్స్ పోర్టు చేసుకునేందుకు రవాణా శాఖ ఇలా అన్ని శాఖల అధికారుల అవసరాలు, అనుమతి పత్రాలు అవసరం ఉంటాయి మరి. అదే బ్రోకర్ల ద్వారా చెట్లను నరికించాలంటే ఇవేమీ అవసరం లేదంటారు కొందరు అక్రమార్కులు. ఎందుకంటే ఎక్కడ చెల్లించే శిస్తు, అక్కడికి నేరుగా బ్రోకర్ల ద్వారా చేరుతుందని కొందరు రంపకోత రైతులు బహరంగంగా చర్చించుకుంటున్నారు. తాజాగా కొందరు ఒక ముఠా గా ఏర్పడి ప్రతి రోజు ఉదయం లేవగానే ఏ ప్రాంతంలో తోటలను నరుకుతు న్నారో ముందుగా పసిగట్టి వాళ్ళను అడ్డుకునే యత్నం యదేశ్చగా కొనసాగిస్తున్నారని వార్తలు వినిపి స్తున్నాయి. వీరికి కొందరు అధికారులు కూడా అండదండలు అందిస్తు న్నారనే విమర్శలు లేకపోలేదు. ఐతే ఇదంతా వాస్తవంగా సంబంధిత శాఖా పై స్థాయి అధికారులకు తెలిసి జరుగుతుందా..? లేక వారి హస్తం కూడా ఉందా..? అనే అనుమానాలు ప్రస్తుత విషయంలో సందేహంగా గోచరిస్తున్నాయి. ప్రెస్ కార్డులను ఉపయోగించి కొందరు ఈ అక్రమాలకు తెరలేపుతున్నారని, ఒక్కో ప్రాంతంలో ఒక్కో వ్యక్తిని పెట్టుకొని అక్రమ దందా సాగిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల జిల్లా కేంద్రం కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో నకిలీ విలేకరులను పట్టుకొని ఏవిధంగా నైతే కౌన్సిలింగ్ ఇచ్చారో, అదే తరహాలో కొందరి నకిలీలకు సరైన కౌన్సిలింగ్ అవ్వడం అవసరం ఉందనే అభిప్రాయాన్ని స్థానికులు కొందరు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ అక్రమంగా తరలుతున్న మారుజాతి కలప రవాణా వెనుక బ్రోకర్ల వేషం వేసిందెవరు...? ఎవరెవరు ఈ దందాలో చేతివాటాలు ప్రదర్శిస్తున్నారో..? వారికి ఏఏ అధికారులు అండదండలు అందిస్తున్నారో..? తేల్చాల్సిన అవసరం సంబంధిత శాఖాధికారులపై లేదంటారా...? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడాలని వేడుకుంటున్నారు.

# ఖమ్మంలో పుట్టపాక చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శనశాల

**ప్రారంభించిన రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి**

**కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:**

చేనేత రంగానికి పట్టుకొమ్మ పట్టుపాక పేరుగాంచిన పుట్టపాక మహిళా చేనేత వస్త్ర ఉత్పత్తుల సహకార సంఘం ఆధ్వర్యంలోని పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో శ్రీసాయి చేనేత హస్త కళా ప్రదర్శన ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన పుట్టపాక మహిళ చేనేత వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శన విక్రయశాలను తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు, 24వ డివిజన్ కార్పొరేటర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కళాకారులు తీర్చిదిద్దిన వస్త్రాలను ఆదరించాలని కోరారు. దక్షిణ తెలంగాణ చేనేత రంగంలో



మూలమైన ఉమ్మడి నల్గొండ జిల్లా పుట్టపాక గ్రామంలో ఎంతోమంది చేనేత కార్మికులు తమ కళాఖండాలతో ఎన్నో పద్మశ్రీ అవార్డులు, జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సాధించారని అలాంటి పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులతో తయారుచేసిన వస్త్రాలతో ఖమ్మంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు మహిళలు చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ ప్రదర్శనశాలను సందర్శించాలని ఆయన కోరారు. రాష్ట్రచేనేత సహకార హ్యాండ్లూమ్ జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో చేనేత రంగానికి మంచి రోజులు రాబోతున్నాయని, రైతు భరోసా అనంతరం చేనేత రంగానికి చేయూత నిచ్చే పలు కార్యక్రమాలను చేపట్టబోతున్నామని ఆయన చెప్పారు. తుమ్మల నాయకత్వంలో చేనేత కార్మికులు ఉపాధి అవకాశాలు మెరుగుపడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఈ ప్రదర్శనశాలలో పుట్టపాక సిల్క్,కాటన్ చీరలు, సీకో షర్టింగ్, కాటన్ క్లాత్స్,థెలియా చీరలు, దుప్పట్లు, చున్నీలు, కాటన్‌బెడ్‌షీట్లు, దివాన్ సెట్లు, డ్రెస్ మెటీరియల్స్, టాప్స్, టవల్స్,కుర్చిప్ మొదలైన వస్త్రాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజే ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, పుట్టపాక గ్రామ సర్పంచ్ సామల భాస్కర్, పుట్టపాక మహిళ చేనేత ఉత్పత్తుల సహకార సంఘం అధ్యక్షురాలు సామల విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గజం పుష్పలత, కోశాధికారి పానుగంటి పద్మ, టి.రామకృష్ణ, సామల హర్షిత్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఐటిడిఏ పీవో విస్తృత పర్యటన

**-ట్రైబల్ మ్యూజియం, వైటీసీ, డంపింగ్ యార్డ్ నిర్మాణ పనుల పరిశీలన**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం ఐటిడిఏ పీవో బీ.రాహుల్ బుధవారం పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించి వస్తువులను తిలరించారు. గిరిజనుల ఆచార వ్యవహారాలకు సంబంధించిన వస్తువుల గురించి మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామిని అడిగి తెలుసుకున్నారు. మ్యూజియం సందర్శనకు ప్రజలు అధిక సంఖ్యలో రావడానికి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.



అనంతరం మనుబోతుల చెరువు దగ్గర నిర్మాణం చేపడుతున్న డంపింగ్ గ్రామపంచాయతీ వర్కర్‌లు సేకరించే తడి చెత్త, పొడి చెత్తను తరలించే డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఈవో శ్రీనివాసరావును ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలం నడుస్తున్నందున వార్డులలో మురుగు కాలువలలో చెత్త పేరుకుపోకుండా చూడాలని, ఉదయం సాయంత్రం తప్పనిసరిగా తడి, పొడి చెత్త, ఇతర చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని అన్నారు. అనంతరం వైటీసీను సందర్శించి కస్టమర్ కేర్ రిలేషన్‌షిప్ శిక్షణ పొందుతున్న విద్యార్థినిలతో మాట్లాడి ఇక్కడ అందిస్తున్న శిక్షణను క్రమశిక్షణగా నేర్చుకుని మీ లోని నైపుణ్యాలను బహిర్గతం చేసుకుని భవిష్యత్తులో మీరు ఏం కావాలని కోరుకున్నారో సాధించే వరకు సాధన చేస్తూ ఉండాలని, అన్నకున్నది సాధించే వరకు ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు. ముఖ్యంగా స్టేజ్ ఫియర్ అనేది మనస్సులో రావద్దని, ఏదైనా ఉద్యోగాల రొకు ఇంటర్వ్యూకు వెళ్లినప్పుడు ధైర్యంగా మాట్లాడాలని ఆయన విద్యార్థినిలకు సూచించారు. పీవో వెంట ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, వైటీసీ ఇంచార్జ్ దివ్య ఉన్నారు.



# మహిళలు జీవనోపాధి పెంచుకోవాలి

**కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:**

మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సిడియం మీషన్ డైరక్టర్ సూచనలను అనుసరించి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్,మెప్మావారి ఆధ్వర్యంలో రిసోర్సు పర్సన్‌లకు పట్టణ సమాఖ్య సభ్యులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం సభ్యులు ఆర్ధికంగా ఎదగడానికి, జీవనోపాదులను పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మహిళశక్తి క్యాంటిన్స్, క్యాటరింగ్, సర్వీసులు, ఈవెంట్, మేనేజ్‌మెంట్స్, టైలరింగ్, డామెస్టిక్ సర్వేలు చేసి అగ్రిగేటింగ్ యూనిట్స్‌లాంటివి చేసుకొని ఆర్ధిక అభివృద్ధిలో ఖమ్మం నగర పాలక సంస్థ ఖమ్మం ముందుం డాలని తెలిపారు. అదే విధంగా నగరంలో విధికుక్కలు నుండి మనం రక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరు భాద్యతని మహిళ శక్తి కార్యక్రమాలు మొదలు పెట్టుటకు కావాల్సిన అర్హతలను గురించి వివరించారు. రిసోర్సు పర్సన్ చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎయంసి, డియంసి మెప్మా,ఎడియంసి, టియంసి, సిఓలు పాల్గొన్నారు.

# కుమార్తె స్మారకార్థం రూ. 2 లక్షల విలువ చేసే వాటర్ ట్యాంక్ బహుకరణ

**- శభాష్ అప్పిరెడ్డి అని కొనియాడిన ఎస్సై**

**తల్లాడ, జులై 24, ప్రభాతవార్త**





40 సంవత్సరాలు వయసు గల కుమార్తె చనిపోయి పుట్టెడు దు:ఖంలో ఉండి ఆమె జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే వాటర్ ట్యాంక్‌ను పట్టణ ప్రజలకు బహుకరించడం అభినందనీయం అని ఎస్సై బి. కొండలరావు కొనియాడారు. బుధవారం తల్లాడలో దగ్గుల అప్పిరెడ్డి కుమార్తె కృష్ణవేణి వారం రోజుల క్రితం మృతిచెందగా మొక్కవోని ధైర్యంతో తన కుమార్తె కళ్ళ ముందు ఉండాలనే లక్ష్యంతో రెండు లక్షల రూపాయలు విలువ చేసే వాటర్ ట్యాంక్‌ను ప్రజల కోసం విరాళంగా అందించడం మంచి సంప్రదాయానికి నడుం బిగించారని అన్నారు. నలభై సంవత్సరాలు వయసు కలిగిన కుమార్తె వికలాంగురాలైన కుమారుడితో సమానంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవడం ముదాహమని ఆమె మరణంతో ఆందోళనతో ఉన్న ప్రజలందరికీ ఉపయోగపడేలా ఆమె స్మారకార్థం ట్యాంక్‌ను ఏర్పాటు చేశారని అవసరం ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కృష్ణవేణి తండ్రి అప్పిరెడ్డి మాట్లాడుతూ గతంలోనే తాను మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగిందని, ట్యాంక్‌కు తన కుమార్తె ఫొటో ఏర్పాటు చేసి, ప్రజలందరి అవసరాలకు వాటర్ ట్యాంక్ ఉపయోగపడుతుందనే లక్ష్యంతో తమ కుటుంబ సభ్యులు, సోదరుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కొండలరావును అప్పిరెడ్డి కుటుంబ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి కుటుంబ సభ్యులను ఎస్సై పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రఘుపతిరెడ్డి, దగ్గుల కాంతారెడ్డి, దగ్గుల నర్సిరెడ్డి, శివారెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దగ్గుల భద్రారెడ్డి, రేగళ్ళ పుల్లారెడ్డి, దగ్గుల నారాయణరెడ్డి, దగ్గుల భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగ్స్ ఆవిష్కరించిన కలెక్టర్

ఖమ్మం విద్యావిభాగం, జులై 24, ప్రభాతవార్త:



స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారు చేసిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ ముజామిల్‌ఖాన్ బుధవారం కలెక్టరేట్లో ఆవిష్కరించారు. స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్యతో కలిసి కలెక్టర్ ముజామిల్‌ఖాన్ ఈ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజామిల్‌ఖాన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా జ్యూట్‌బ్యాగులను ఉపయోగించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్‌పాఠశాల జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలన్న సామాజిక బాధ్యతతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేస్తున్నామని, విద్యార్థులకు తల్లిదండ్రులకు తమ ప్రాంతంలోని ప్రజలకు పంపిణీ చేస్తున్నామన్నారు. సమాజాన్ని చైతన్యం పరిచేలా పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్‌బ్యాగుల పంపిణీ, వనమహోత్సవం నిర్వహించి మొక్కలు పెంచడం సీడ్ బాల్స్ విద్యార్థులతో తయారు చేయించి జిల్లాలోని పలు ఖాళీ ప్రాంతాల్లో వేయడం, మట్టి వినాయకులను పూజించాలని ప్రచారం చేయడం తదితర ప్రకృతి పరిరక్షణ చైతన్య కార్యక్రమాలను దశలవారీగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు







కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:
మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామరావు జన్మదినం సందర్భంగా వారి జన్మదిన వేడుకలు ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక 53వ డివిజన్ ఎన్ఎస్పి క్యాంప్ రామాలయం రోడ్ నందు మొక్కలు నాటి అనంతరం జీవన సంధ్యవృద్ధాశ్రమం నందు వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి కేటిఆర్‌కు శుభాకాంక్షలు తెలియపరిచారు. అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. 24వ డివిజన్ మహిళా నాయకురాలు ఉబ్బలపల్లి నిరోషా ఆధ్వర్యంలో వారి డివిజన్ నందు ఇంటి పెద్దదిక్కు కోల్పోయి వారి పిల్లలకు స్కూల్ ఫీజు కట్టలేని దుస్థితిలో ఉన్న నిరుపేద కుటుంబానికి పిల్లల స్కూల్ ఫీజు దుస్తులు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి కేక్ కటింగ్ చేశారు. 23వ డివిజన్ యూత్ నాయకుడు మునాఫ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చెట్లు నాటే కార్యక్రమం చేయడం జరిగింది. తదనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కల్వకుంట్ల తారక రామారావు ఉద్యమ ప్రస్థానంలోనే కాదు తెలంగాణ ప్రజల ప్రగతి స్థానంలోనూ చెరగని ముద్ర వేసుకున్నారు. ఆగమైతది అనుకున్న హైదరాబాదును ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరగని శ్రామికుడు, తన చమటను తన రక్తాన్ని తన మేధస్సును తెలంగాణ ఎకనామిన్ ఇంజన్‌కు ఇందనంగా మలిచి యువత భవితకు బంగారుబాటలు వేసిన దార్శనికుడు, దిగ్గజ కంపెనీలన్నింటికి తెలంగాణను డ్రీమ్ డిస్టినేషన్‌గా ఉపాధి కల్పనకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన పట్టువదలని విక్రమార్కుడు, సంక్షేమం సముద్రమంతా అభివృద్ధి ఆకాశమంతా అన్నట్టుగా సాగిన పదేళ్ల పాలనకు పునాదిరాళ్లు వేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన అనంతరం విజనరీ కెటిఆర్, సిరిసిల్ల నుంచి సిలికాన్ వ్యాలీ వరకు కామన్‌మ్యాన్ నుంచి కార్పొరేట్ దిగ్గజాల వరకు ప్రతి ఒక్కరిని మెప్పించి ఒప్పించిన ధీరోదాత్తమైన నాయకుడు కెటిఆర్, తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఏకైక ఆశయంగా ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో కదంతొక్కుతున్న కార్యదక్షుడు మన కల్వకుంట్ల తారక రాముడు, కెటిఆర్‌కు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గడ్డపైనే కాదు విశ్వవేదికలపైన కూడా వెలిగిన ఈ వేగుచుక్క మన రాష్ట్రాన్ని మరిన్ని సమున్నత శిఖరాలకు చేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నేత కెటిఆర్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ డిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, పల్లా రోస్‌లీనా, పగడాల శ్రీవిద్య, మోతారపు శ్రావణి సుధాకర్, రుద్రగాని ఉపేందర్, బుర్రి వెంకట్, పసుమర్తి రామ్మోహన్, దండా జ్యోతిరెడ్డి, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మొక్కల రాజేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మచ్చ నరేందర్, పల్ల రాజశేఖర్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు తాజ్, న్యాయవాది జేఏసి నాయకులు బిచ్చల తిరుమలరావు, దేవభక్తిని కిషోర్, పిఏ కిరణ్, నగరప్రచార కార్యదర్శి షకీనా, ఉస్మాన్, చంద్రకాని శ్రీనివాస్, షేక్ అబ్బాస్, సైదాహుస్సేన్, ఖాసిం, అరెంపుల వీరభద్రం, మాతంగి అనిల్, నెమలి కిషోర్, నార్మళ్ల వెంకన్న, సుత్రాల శ్రీనివాస్, ఇలియాజ్, బండారు శ్రీనివాస్, తలారి కిట్టు, ఖాదర్, వెంకట్, చంద్రకాంత్, లింగయ్య, ఆలకుంట రవి, ఎల్లయ్య, గుంటి రాజు, పిట్టల హరి, శ్రీను, బొల్లం నరసింహారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా ప్రాంతంలో పర్యటించిన మేయర్

కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:



కార్పొరేషన్ పరిధిలో గల 38వ డివిజన్ ఖిల్లా ప్రాంతంలో ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ బుధవారం పర్యటించారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా నగరప్రజలు అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ జ్వరాలకు కారణమయ్యే దోమల నివారణకు విష జ్వరాలు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలను మలేరియా సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, ఆలియా షౌకత్ అలీ, ఎస్సై మల్లయ్య, మలేరియా సిబ్బంది, ఆశ, అంగన్‌వాడి సిబ్బంది, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



## నగరంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక డ్రైవ్

కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు వర్షాకాలం సమయంలో ప్రబలుతున్న విష జ్వరాలు కారణంగా ముందస్తుగా యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్యం పనులపై బుధవారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించారు. ఒక్కొక్క డివిజన్‌కి ఒక జెసిబి, ఒక ట్రాక్టర్ 12మంది కూలిలను గ్యాగ్ వర్క్‌ఏర్పాటు చేసి 9డివిజన్లకు కేటాయింపు జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు సహాయ కమిషనర్, సంపత్‌కుమార్, కార్పొరేటర్లు కమర్తపుమురళి, తేజావత్ హుస్సేన్, పల్లెబోయిన భారతి, చంద్రం, దండా జ్యోతిరెడ్డి, ఎంఈ కృష్ణలాల్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డిఈ ధరణి, ఎన్విరాన్మెంట్ ఏఈ శ్రీనివాస్, నవీన్, ఎస్సై షేక్‌బాబు, డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌కు వినతి

### మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య

కార్పొరేషన్, జులై 24, ప్రభాతవార్త:



నగరంలో నగర మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, మాల మహానాడు నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ సంపత్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. నగరం నడిబొడ్డున ఉన్న మున్సిపాలిటి కార్యలయం వెనుక ఎన్ఎస్పీ క్యాంపు కొత్త బస్టాండ్ మధ్యలో ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల చుట్టూ పందులు విపరీతంగా స్వైర విహారం చేస్తున్నాయని వారు తెలిపారు. దీంతో విద్యార్థులు ఆనారోగ్యాలతో ఆందోళన చెందుతున్నారని గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎన్ఎస్పీ క్యాంపులో సైడ్ డ్రైనేజిలు లేకపోవడంతో పందులు సంచరిస్తున్నాయని దీనివలన దుర్వాసన వెదజల్లి విద్యార్థులకు విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని తక్షణమే పరిశుభ్రత కల్పించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ నాయకులు గుంతేటి వీరభద్రయ్య, పల్లా రాజశేఖర్, జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, ఉపాధ్యక్షులు గదారి బాబు, కరాటే వేణు, ఎల్లయ్య, తురక నాగేశ్వరరావు, కుమ్మరి వీరబాబు, కొట్టెనరేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాశీమల్ల భవాని, నగర యువజన నాయకుడు కొప్పుల ఉపేందర్, జిల్లా నాయకులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.




# కోడిపుంజుల వాగుపై దెబ్బతిన్న లోలెవల్ వంతెన

**మరమ్మత్తులు చేపట్టిన సింగరేణి అధికారులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*

మణుగూరు మండలం కూనవరం గ్రామంలోని కోడిపుంజుల వాగుపై లోలెవల్ వంతెన దెబ్బతిన్నది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఉధృత్తి పెరగడంతో వంతెన సపోర్టు సైడ్ వాల్ కూలింది. దీంతో వరద తాకిడికి వంతెన కింద మట్టి, కంకర పూర్తిగా కొట్టుకుపోయింది. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో ఏడాది క్రితం రూ.80లక్షల అంచన వ్యయంతో లోలెవల్ వంతెన నిర్మించారు. మారుమూల అడవుల్లోని రేగుల గండి చెరువు మత్తడి దూకడంతో వరద ఉధృత్తి తాకిడికి దెబ్బతిన్న కోడిపుంజుల వాగు



పై వంతెనకు సింగరేణి అధికారులు మరమ్మత్తులు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై మణుగూరు ఏరియా ఏజీఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లును సంప్రదించగా భారీ వర్షాలకు వాగు వరద ఉధృత్తి పెరిగి తాకిడికి బ్రిడ్జి సైడ్ వాల్ కూలిపోయి బ్రిడ్జి లోపల ఉన్న మట్టి, కంకర కొట్టుకుపోయిందని సుమారు 40 యేళ్ల క్రితం ఓల్డ్ బ్రిడ్జి సైడువాల్ నిర్మించారని కొత్తగా నిర్మాణం చేసిన బ్రిడ్జికి నష్టం జరగలేదని, కూలిపోయిన సైడువాల్‌కు మరమ్మత్తులు చేపడుతున్నట్లు , కొట్టుకుపోయిన మట్టి, కంకరతో మళ్లీ ఫ్యాక్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లోలెవల్ వంతెనపై పిల్లర్స్‌తో కూడిన హైలెవల్ వంతెన నిర్మించాలని, సమస్య పరిష్కరించాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## ఫిట్టర్ ట్రాన్స్‌ఫర్లను నిలిపివేయాలి

**మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న 15 మంది ఫిట్టర్లను అడ్మిస్ట్రేషన్ గ్రౌండ్ కింద కొత్తగూడెం ఏరియాకు ట్రాన్స్ ఫర్ చేస్తూ యాజమాన్యం ఇచ్చిన ఆర్డర్లను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ బుధవారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి మాట్లాడుతూ ఏరియాలో ఫిట్టర్ల సంఖ్య అధనంగా ఉందని యాజమాన్యం బదిలీలు చేయడం సరైంది కాదని అన్నారు. తక్షణమే ట్రాన్స్ ఫర్లను నిలుపుదల చేయాలని, ఇచ్చిన ఆర్డర్లను ఉపసంహరించుకోవాలని ఆయన కోరారునీ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు మస్తాన్, నాగేశ్వరరావు, పవన్, వినయ్‌కుమార్, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎంపీడీవో శ్రీనివాసరావు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



మండలంలో ఎంపీడీవో శ్రీనివాసరావు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విజయనగర్, సమితిసింగారం తదితర గ్రామాలను సందర్శించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా, నీరు కలుషితం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్వర్లు, మెడికల్ ఆఫీసర్ శివకుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

**పీహెచ్‌సీ హెల్త్ క్యాంపులు**

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం రాజుపేట, బాపనకుంట, ఎస్టీ కాలనీ, బండారిగూడెం, ఫైలట్‌కాలనీ, విజయనగరం గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించారు. ప్రజల నుండి రక్త నమూనాలు సేకరించారు. కొంత మందికి వైరల్ పీవర్ ఉన్నట్లు నిర్ధారించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన మంచినీళ్లు తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రక్షణ చర్యలు శూన్యం

**మణుగూరు ఏరియా ఏఐటీయూసీ**

**బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ–2 నందు రక్షణ చర్యలు శూన్యం అని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన బుధవారం ఏరియాలోని పీకేఓసీ–4 గని సందర్శించి కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమం పూర్తిగా పక్కనబెట్టి ఓసీ–4 అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కనీసం రక్షణ సౌకర్యాలు లేవన్నారు. రెస్ట్ షెల్టర్స్, ఫస్ట్ ఏయిడ్ సెంటర్ పీహెచ్‌సీకి వెళ్లే రహదారిపై నడిచి పరిస్థితి లేదని అన్నారు. బొగ్గు ఉత్పత్తి మాత్రమే లక్ష్యంగా కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని, వారి రక్షణ చర్యల పట్ల అధికారులు పూర్తి నిర్లక్ష్య దోరణి అవలంభిస్తుందన్నారు. ఓసీ–4 అధికారుల వ్యవహార శైలికి కార్మిక వర్గం నుండి తీవ్ర ప్రతిస్పందన తప్పదని హెచ్చరించారు. కార్మికుల శ్రేయస్సు కోసం ఏఐటీయూసీ అండగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగూరి శ్రీనివాసరావు, కందిమల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలి

**మణుగూరు ఏరియా**

**ఐఎఫ్‌టీయూ అధ్యక్షులు ఎ.మంగీలాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 24 :*

కోల్ ఇండియా వేతనాలను సింగరేణి సంస్థలో అమలు చేయాలని మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ అధ్యక్షులు ఎ.మంగీలాల్ అన్నారు. ఆయన బుధవారం ఏరియా ఐఎఫ్‌టీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సింగరేణి చరిత్రలో తొలిసారిగా సీఅండ్ఎండీ కాంట్రాక్టు కార్మికుల సమస్యల పట్ల సమీక్ష నిర్వహించడం హర్షనీయం అన్నారు. వేతనాలు పెంచకుండా సింగరేణి యాజమాన్యం ఎన్ని చర్యలు చేపట్టిన ఫలితం శూన్యం అన్నారు. రూ.30లక్షల ఇన్స్యూరెన్స్ పథకం బ్యాంకులదా ?, సింగరేణి యాజమాన్యానిదా ? కాంట్రాక్టు కార్మికులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వేతనాల పెంపుకోసం సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు , శివరామకృష్ణ, సాంబయ్య, శ్రీనివాస్, గోపి, రాజవల్లి, నర్సయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణకు మొండిచేయి!

**తెలంగాణపై ఎందుకింత కక్ష**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మరోకసారి మొండిచేయి చూపారని కరకగూడెం మండల కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్‌హుస్సేన్ పేర్కొన్నారు.కరకగూడం మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులసమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్బంగా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మాట్లాడుతూ..కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ సర్కార్ ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి ఎదురైందని,మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎక్కడా తెలంగాణ ఊసే కనబడలేదని తెలంగాణ పై ఎందుకింత కక్ష అని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీజేపీపార్టీని ఆదరించి 8 ఎంపీ సీట్లు కట్టబెట్టినప్పటికీ బీజేపీ పాలనలో తెలంగాణ దక్కిన గౌరవం ఏమిటో ప్రజలు ఆలోచించాలని అన్నారు.పార్లమెంటు ఎన్నికల సమయంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, తెలంగాణ మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదే పదే చెప్పిన నేడు రుజువైందన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,పురపాలకశాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం కరకగూడెం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులు రావుల సోమయ్య.బుడగం రాము,మాజీ సర్పంచ్‌లు పాయం నర్సింహారావు, ఊకే రామనాథం,కరకగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో గుడ్ల రంజిత్,పోగు వెంకటేశ్వర్లు,చిట్టిమళ్ల ప్రవీణ్ పాఠశాల ఉపాధ్యాలు పాల్గొన్నారు..

## పేద గిరిజన నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2015 సంవత్సరంలో చర్ల మండలం మారుమూల గ్రామం పూసుగుప్ప గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి మడకం సూరి బాబును దత్తత తీసుకున్నారు. ఏప్రిల్ నెలలో డీఎస్సీ కోచింగ్ కోసం ట్రస్ట్ తరుపున రూ.44వేలు అందజేయగా, మరలా హస్టల్ ఫీజు కోసం రూ.5వేలను పట్టణంలోని శ్రీసురక్ష హస్పిటల్ డైరెక్టర్ డా.అక్కినేని లోకేష్ ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వైద్యుడు లోకేష్‌కు ట్రస్ట్ బాధ్యుడు కొప్పుల మురళీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చోళ్ళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయిబాబు, కోమటిరెడ్డి చైతన్య, జిలకర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని ఆర్థికంగా దోచుకుంటే చూస్తూ ఊరుకోం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సింగరేణిని ప్రభుత్వం ఆర్థిక వనరులుగా వాడుకుంటూ సింగరేణి ప్రాంతాల అభివృద్ధికి కాకుండా ఇతర వాటికి వినియోగిస్తే చూస్తూ ఊరుకోమని ఏఐటీయూసీ ఇల్లెందు బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని ఆర్థికంగా దోపిడి చేసేందుకు నిధులను మళ్లిస్తున్నారని అన్నారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులను సింగరేణి ప్రాంత అభివృద్ధికి కాకుండా




ఇష్టానుసారంగా ఖర్చుచేస్తున్నారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఐపిఎస్. ఐఏఎస్ చదువుల కోసం రూ.4కోట్లను ఇవ్వడాన్ని ఏఐటీయూసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. తెరాస ప్రభుత్వం వలె కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆర్థికంగా దోచుకునేందుకు తెరలేపిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సి న బకాయిలను చెల్లించకుండా జాప్యం చేస్తుందన్నారు. సింగరేణి నిధుల విషయంలో అధికారులు ప్రభుత్వం వద్ద మెప్పు పొందేందుకు చేస్తున్న కార్యక్రమాలను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిధుల విషయంలో సింగరేణి ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సింగరేణి యేతర ప్రాంతాలకు నిధులను మళ్లిస్తే భారసా ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు దాసరి రాజారామ్, మహ్మద్, చాంద్‌పాష, విజయ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## -తలసేమియా బాధితుల కోసం రక్తదానం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను భారాస ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఐత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో బాగంగా కేక్‌ను కట్ చేసి కేటీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు మంత్రిగా కేటీఆర్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఐటి రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చి రాష్ట్రంలో ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పించారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్య నగరాల్లో ఐటి హబ్‌లను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియనాయక్, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్, ఉద్యమనాయకుడు సిలివేరు సత్యనారాయణ, లక్కినేని సరేందర్, దేవిలాల్ నాయక్, గిన్నారపు రాజేశ్, పరుచూరి వెంకటేశ్వర్‌రావు, జే.కే. శ్రీను, లాల్‌సింగ్, పివి కృష్ణారావు, వీరస్వామి, శ్రీకాంత్, రామకృష్ణ, నెమలి ధనలక్ష్మి, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**కామేపల్లి, జూలై 24 ప్రభాతవార్త:** కామేపల్లి కాంప్లెక్స్ పరిధిలో వివిధ పాఠశాలల్లో సుదీర్ఘకాలం బాధ్యతయుతంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్ది బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులను, సిబ్బందిని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల సారధ్యంలో బుధవారం ఘనంగా సత్కరించి వారి సేవలను ప్రశంసించారు. ఏంఈవో కొత్తపల్లి



వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి నాగేశ్వరావు, హెచ్ఎం ఏ.శైల కాంప్లెక్స్ పరిధిలో బదిలీ అయిన ఉపాధ్యాయులు, సిబ్బందికి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు ఎం.రత్నకిరణ్, లక్ష్మయ్య, యశోద, వసంత, జక్కుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బాలాజీ, శేషగిరిరావు, నాగయ్య, ఎంఐసి కో ఆర్డినేటర్ బాలాజీ, సీఆర్‌పీ మోహన్, కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు, కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలి

**కామేపల్లి, జూలై 24 ప్రభాతవార్త:** రైతు రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ కోరారు. రైతులు జాబితాలో తమ పేరును చూసుకోవాలని కోరారు. కామేపల్లి డీసీసీబీ పరిధిలో 934 మంది రైతులకు రుణమాఫీ మంజూరైందని, అందుకు గాను రూ.2కోట్ల 43లక్షల 780లు రైతు రుణమాఫీ జరిగిందని బుధవారం స్థానిక బ్యాంక్‌ను సందర్శించిన అనంతరం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి



వహించిందని, గిట్టుబాటు ధర లేక అప్పులతో సతమతమైయ్యారని, డీసీసీబీ బ్యాంకులో పాస్ పుస్తకాలు తాకట్టుపెట్టి తీసుకున్న రుణాలను బలవంతంగా రికవరీ చేసిందని, కానీ మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ చేపట్టిందని, దేశంలోనే అతి గొప్ప రైతు ప్రభుత్వంగా నిలిచిపోయిందని వారు అభివర్ణించారు. ఎంత లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి నిలిచిపోతుందని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ రామస్వామి, సొసైటీ సీఈవో గాదె నాగయ్య, బ్యాంక్ సిబ్బంది, చైర్మన్, డైరెక్టర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బందితో పాటు పుచ్చకాయల అప్పారావు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బదిలీపై వెళ్తున్న కార్మికులకు సన్మానం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఇల్లెందు పురపాలకంలో దీర్ఘకాలంగా పనిచేసి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్న కార్మికులకు ఇల్లెందు పురపాలకం ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పాల్గొని కార్మికులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లెందు పురపాలకంలో కార్మికులు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కరోనా సమయంలో కార్మికులు ఎంతో అంకితబావంతో పనిచేశారని ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా పుర ప్రజలకు అందించిన సేవలు మరువలేనివన్నారు. బదిలీపై వెళ్లే పురపాలకాల్లోనూ అంకితబావంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యాదగిరి, మేనేజర్ అంకుశ్‌షావళి, నవీన్, కుమార్‌స్వామి, శ్రీనివాస్, కౌన్సిలర్లు వీణ, తోటలలిత శారద, రేళ్ల నాగలక్ష్మి, కడకంచి పద్మ, బిందు, అంకెపాక నవీన్, కుమ్మరి రవిందర్, తార, పాల్గొన్నారు.

# వినాయక మందిరంలో అభిషేకాలు



**వైరా, జులై24, ప్రభాతవార్త:** వైరాలోని వరసిద్ధి వినాయక మందిరంలో గజానన సంకటహార చతుర్ధశి పూజలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెలలో వచ్చే సంకటహార చతుర్ధశి బుధవారం రావడం చాలా విశిష్టమైందని పూజారి రాము తెలిపారు. ఓం గజానన గణపతియే నమ: అనే మంత్రాన్ని 21 సార్లు భక్తులు జపించి స్వామి వారికి గరికిన సమర్పించారు. అనంతరం మందిరంలో గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ వెంపటి రంగారావు, సెక్రటరీ మాదినేని లక్ష్మణరావు, కోశాధికారి రంగా సత్యనారాయణ, వినాయక మందిరం గౌరవ అధయక్షులు పుప్పాల అనంతరామయ్య, లగడపాటి బోసు, పోలా వేణు, శేషుకుమారి, ఏడునూతల శ్రీదేవి, మిట్టపల్లి నర్సింహారావు, సుడా కమిటీ సభ్యులు రేచర్ల పుల్లయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాండ్ర వినోద్‌రావు జన్మదిన వేడుకలు



**తల్లాడ, జూలై 24 - ప్రభాతవార్త:** బీజేపీ నాయకులు తాండ్ర వినోద్‌రావు జన్మదిన వేడుకలను బుధవారంబిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మిఠాయిలు , పండ్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో ప్రధాని మోడీ ఆశీస్సులతో తాండ్ర వినోద్‌రావు మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా నాగులు, తిరుమల దేవి.ఆపతి వెంకటరావు, బాలాజీనాయక్, గాదే కృష్ణారావు, రాయల రమేష్, సాయిచంద్, తమ్మిశెట్టి కృష్ణ, .చౌడ నాగేశ్వరరావు, చల్లా నరసింహారావు, మహేశ్వరెడ్డి, ఎల్లంకి సుధాకర్, చల్లా రాము స్టాలిన్, నరసింహారావు, పాల్గొన్నారు.

## ఘనంగా తాండ్ర వినోద్‌రావు జన్మదిన వేడుకలు



*పాల్వంచ టౌన్, జూలై 24 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణంలోని భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో కో కన్వీనర్ బుడగం రవికుమార్ అధ్యక్షతన తాండ్ర వినోద్‌రావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుడగం రవి మాట్లాడుతూ... తాండ్ర వినోద్‌రావు చేసిన కార్యక్రమాల గురించి వివరించారు. మున్ముందు ఉన్నత స్థానంలో ఎదగాలని, ఇలాంటి పుట్టినరోజులు మరింత ఘనంగా జరుపుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను లబ్దిదారులందరికీ చేకూర్చేలా ప్రతీ కార్యకర్త కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీలు



*పాల్వంచ క్రైం, జూలై 24 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణంలోని నటరాజ్ సెంటర్‌లో బుధవారం రాత్రి ఎస్సై రాఘవ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సరైన పత్రాలు ఉన్నాయా లేదా, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు.

## నిరుపేద మహిళలకు కుట్టుమిషన్ వితరణ




*వైరా,జులై24,ప్రభాతవార్త:*
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌ను రాయితీతో నిరుపేద మహిళ అయిన బిసి కాలనీకి చెందిన గోగుల రేణుకకు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా బుధవారం సాయిబాబా మందిరంలో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు జీవనోపాధి కోసం రాయితీతో కూడిన కుట్టుమిషన్‌లను అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, క్లబ్ మహిళా సభ్యురాలు మాదినేని సునీత, చెరుకూరి శ్రీనివాసరావు, కట్ల సురేష్, వై.బుచ్చిరామారావు, ఓర్సు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ వితరణ

*వైరా,జులై24,ప్రభాతవార్త:*
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో లయన్ సిహెచ్.మురళి సతీమణి సిహెచ్.జ్యోతి పుట్టినరోజు సందర్భంగా వైరా బ్రాహ్మణపల్లికి చెందిన మస్తాన్‌బీకి కుట్టుమిషన్ అందించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ కుట్టుమిషన్ అందించడం ద్వారా మహిళలకు జీవనోపాధి కలుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు




శ్యామ్‌బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకర్‌రావు, వైస్ ప్రెసిడెంట్ గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉద్యోగికి సన్మానం



*అశ్వారావుపేట టౌన్, జూలై 24 ప్రభాతవార్త:*
మండంలోని వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తూ బదిలీ అయిన ఉద్యోగికి బుధవారం ఘనంగా సన్మానించడం జరిగింది. అశ్వారావుపేట, వినాయకపురం ఆరోగ్య కేంద్రం పరిధిలోని అశ్వారావుపేట రూరల్ ఉప కేంద్రంలో ఎంపిహెచ్ఎ ఫిమేల్‌గా పనిచేస్తున్న బి వెంకట రమణ ఖమ్మం జిల్లా కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ కాబడ్డారు. గత 16 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పనిచేస్తూ బదిలీ అవుతున్న ఆమెను తోటి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఇంతకాలం ఓ కుటుంబ సభ్యులుగా కలిసి మెలిసి పనిచేస్తున్నామని ఆమె బదిలీ బాధగా ఉందని పలువురు ఆశాలు అన్నారు. అనంతరం వెంకట రమణ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాల సాధనలో మీ అందరి సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కనకదుర్గ, విజయ, హెచ్ఎ ప్రసాద్, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో కెటిఆర్ జన్మదిన వేడుకలు



*దమ్మపేట, జూలై 24 ప్రభాతవార్త:*
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కేంద్దరం దమ్మపేటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో మెచ్చా కేక్ కట్ చేసి కెటిఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ



వైద్యశాలలో రోగులకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదే విధంగా ఆవరణలో మొక్క నాటారు. వైద్యశాలలో లైట్‌లు, ఫ్యాన్‌లు తిరగక చీకటిగా ఉన్న నేపథ్యంలో సిబ్బందిని అడగ్గా పాడైనట్లు తెలిపారు. దీంతో బిఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతూ మనం అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని అన్నారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న మల్లా అంజిబాబును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరావు, దొడ్డా రమేష్, సోయం వీరభద్రం, గాజుబోయిన ఏసుబాబు, దారా యుగంధర్, అజయ్, రావుల శ్రీను, రావూరి వీరయ్య, అబ్దుల్‌జిన్నా, బుడే, యార్లగడ్డ శ్రీను, ఉయ్యాల లక్ష్మినారాయణ, , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## డైనమిక్ లీడర్ కెటిఆర్



*అశ్వారావుపేట రూరల్, జూలై 24 ప్రభాతవార్త:*
దేశంలోనే డైనమిక్ లీడర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి కెటిఆర్ అని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని కెటిఆర్‌కు పుట్టినరోజుశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ఫారన్‌లో మంచి ఉద్యోగాన్ని వదులుకొని తెలంగాణ ప్రజల కోసం తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కెటిఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఐటిశాఖ మంత్రిగా దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రానికి కంపెనీలు హైదరాబాద్ తీసుకువచ్చారని, ఐటిని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందపాటి రాజమోహన్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, రాంబాబు, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ ఆశయాలు కొనసాగించాలి



*అశ్వారావుపేట టౌన్, జూలై 24 ప్రభాతవార్త:*
విప్లవోద్యమంలో ప్రజలకు ఎనలేని సేవలు చేసిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయాలను ముందుకు కొనసాగించాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కావిడగుండ్ల గ్రామంలో కంగాల కల్లయ్య అధ్యక్షతన రాయల చంద్రశేఖర్ సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్‌లైన్ జాతీయ నాయకులు, కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అయిన రాయల మరణం విప్లవోద్యమానికి తీరని లోటని ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన 50ఏళ్ళ విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని త్యాగాలు చేశారని ఆయన నమ్మిన సిద్ధాంతం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని అన్నారు. 1975లో ఎమర్జన్సీ కాలంలో విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దళంలో పనిచేస్తూ పోడుభూముల కోసం పోరాటాలు చేశారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో రైతాంగ ఉద్యమం కోసం కృషిచేశారని తెలిపారు. ఆయన నమ్మిన సిద్దాంతాలు ఆశయాల కోసం ప్రతీ ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, గొంది లక్ష్మణరావు, బాడిస లక్ష్మణరావు, కంగాల భూలక్ష్మి, వెంకటేష్, పోతురాజు, మహేష్, జోగయ్య, కబ్బుడి కవిత, సోయం రాజులు, గంగులు, కుంజ రాజేశ్వరి, సోడెం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ అధికారులపై ఆగ్రహం...

### గిరిజన సంఘం నేత భూక్యా వీరభద్రం
### 30లోపు అందరికీ రుణాలు అందిస్తాం...
#### హామీ ఇచ్చిన బ్యాంక్ మేనేజర్ భూక్యా బాలకృష్ణ



*కారేపల్లి, జూలై 24, ప్రభాతవార్త :*
అటవీ హక్కుల చట్టం ద్వారా పోడు భూములకు హక్కు పత్రాలు సాధించుకున్న గిరిజన రైతులకు గత సంవత్సరం కాలం నుంచి రుణాలు ఇవ్వకుండా కాలయాపన చేసిన బ్యాంక్ అదికారుల నిర్లక్ష్యానికి నిరసిస్తూ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంకు ముందు వందలాది మంది రైతులు ఆందోళన చేపట్టారు. గత సంవత్సరం జూన్ నెలలో హక్కు పత్రాలు పాస్ పుస్తకాలు తీసుకొని రుణాలు ఇస్తామని, కారేపల్లి మండలం పాటిమీద గుంపు, బాజి మల్లయ్యగూడెం, చీమలపాడు ప్రాంతానికి చెందిన దాదాపు వందల మంది గిరిజన రైతులకు రుణాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తించకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని, దీనికి బాధ్యత బ్యాంక్ అధికారులే వహించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బ్యాంక్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోని గిరిజన సంఘం పోరాట ఫలితంగా కొంత మందికి రుణాలు ఇచ్చి కొంతమంది ఇవ్వకుండా కొర్రీలు పెట్టి బ్యాంక్ అధికారులు రైతులకు నష్టపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకులో కొంత మంది అధికారులు దళారులను ఏర్పాటు చేసి డబ్బులు ఇచ్చిన వారికి రుణాలు ఇచ్చారనే ఆరోపణలు వస్తున్నాయని, దీనిపై బ్యాంకు ఉన్నతస్థాయి అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ అదికారులు స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించిన అనంతరం బ్యాంక్ మేనేజర్ భూక్యా బాలకృష్ణ తన ఛాంబర్‌లో భూక్యా వీరభద్రంతో పాటు సీపీఎం భద్రాద్రికొత్తగూడెం జిల్లా నాయకులు ఎస్ఏ నబి, సీపీఎం కారేపల్లి మండల కార్యదర్శి కే నరేంద్ర, తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ నాయక్‌లు చర్చలు జరిపారు. జరిగిన లోపాన్ని సరిదిద్దుకొని వెంటనే ఈ నెల 30వ తేదీలోపు అందరికి పంట రుణాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం, సీపీఎం నాయకులు, పోడు రైతులు, తాళ్ళూరి కృష్ణ, అలేటి కిరణ్, సురబాక ధనమ్మ, బచ్చాల వెంకన్న, గుమ్మడి వెంకట నర్సమ్మ, మాలోత్ హేమ్లా, బానోత్ రాజేష్, రమేష్, పార్వతి, రాములు, ముత్తమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# 2వ రైల్వే లైన్ ఏర్పాటుకై రైతులతో సమావేశం

*కారేపల్లి, జూలై 23, ప్రభాతవార్త :*
డోర్నకల్ – కొత్తగూడెం రైల్వే ట్రాక్ 2వ లైన్ భూసేకరణ కోసం బుధవారం సింగరేణి గ్రామ పంచాయితీలో రైల్వే అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి తహాశీల్దార్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ.... డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వరకు 2వ రైల్వే లైను మంజూరైందని ఈ లైన్ నిర్మాణంలో భాగంగా ప్రధాన అంశమైన భూ సేకరణ కోసం రైల్వే మండల రెవిన్యూ అదికారుల ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే పోచారం వరకు భూ సేకరణ కోసం సమావేశం పూర్తి అయ్యిందన్నారు. రైల్వే అధికారులు నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించి భూమిని పొందడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రైల్వే అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ... సర్వే చేస్తున్న క్రమంలో రైతులు తమ భూమిలో ఉన్న నిర్మాణ కట్టడాలు అనగా పైపులైను, చెట్లు,



బావులు, సమాధులు లాంటివి ఉంటే వాటిని కూడా నమోదు చేయించాలని, తద్వారా వాటికి సైతం నష్టపరిహారం అందుతుందన్నారు. చాలా మంది రైతులు తెలియక భూమి మాత్రమే నమోదు చేస్తూ ఉంటారని, తర్వాత ఆ భూములలో ఉన్న కట్టడాలకు సైతం నష్టపరిహారం కావాలని అడుగుతారని నమోదు చేయించిన వారికి మాత్రమే నష్టపరిహారం రైల్వే శాఖ చెల్లిస్తుందని పేర్కొన్నారు. సీ సమావేశంలో సింగరేణి గ్రామంలో శివాలయం రోడ్డు వద్ద గల కల్వర్టును గత మరమ్మత్తుల సమయంలో రైల్వే



అదికారులు పూడ్చి వేయడంతో వరద నీటి వల్ల ఇబ్బంది పడుతున్న విషయాన్ని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. స్పందించిన జేఈ శ్రీకాంత్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఈ విషయాన్ని అధికారులకు తెలియజేస్తానని సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్, సర్వేయర్లు అరుణ, బాసుమియా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్‌లో 8మంది సూపర్‌వైజర్లు 4గురు, సిబ్బంది బదిలీ....

*కారేపల్లి, జూలై 23, ప్రభాతవార్త :*
ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న 8మంది సూపర్‌వైజర్లు, 4గురు ఆఫీస్ సిబ్బంది బదిలీ నిమిత్తం వెలుతున్నట్లు సీడీపీవో దయామణి బుధవారం పేర్కొన్నారు. కారేపల్లిలో ఆమె మాట్లాడుతూ.... కామేపల్లి మండలంలో ఇద్దరు సూపర్‌వైజర్లు బి వెంకటమ్మ, ఖమ్మం అర్బన్ ప్రాజెక్టుకు ఎం పార్వతి, కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్టుకు కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ టి శ్రీనివాసరావు, ఖమ్మం డిడబ్ల్యువో ఆఫీసుకు బదిలీ అయినట్లు తెలిపారు. అదే విధంగా



జూనియర్ అసిస్టెంట్స్ జి కిరన్‌కుమార్, మధిర ప్రాజెక్టుకు వెంకటేశ్వర్లు, సత్తుపల్లి ప్రాజెక్టుకు ఆఫీస్ సబార్డినేట్ జోసెఫ్, ఖమ్మం రూరల్ ప్రాజెక్టుకు వెళ్తారన్నారు. సింగరేణి మండలంలో పనిచేస్తున్న రమాదేవి, తిరుమలాయపాలెం ప్రాజెక్టుకు కల్తీ పుష్పావతి, బొర్ర సుభద్ర, మహాబూబాబాద్ ప్రాజెక్టుకు కే రోహిణి, ఇల్లందు ప్రాజెక్టుకు బదిలీ అయినట్లు తెలిఆరు. అదే విధంగా ఏన్కూరు మండలంలో పనిచేస్తున్న బి వెంకటమ్మ, కల్లూరు ప్రాజెఒక్టుకు టి రేఖాబాయి, డోర్నకల్ ప్రాజెక్టుకు బదిలీపై వెలుతున్నారు. అనంతరం వీరందరినీ బుధవారం రిలీవ్ చేసినట్లు పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం
### టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు

*వైరా,జులై24,ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చిందని టిపిసిసి కార్యదర్శికట్ల రంగారావు అన్నారు. తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోడీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికీ రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారని అన్నారు. గతంలో ఉన్న నలుగురు ఎంపిలకు రెట్టింపు 8మంది ఎంపిలు అయినపనపటికి రాష్ట్రానికి నిధులు లేకుండా అందరు కలిసి మోసం చేశారని, ఇది రాష్ట్రంపైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమని అన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### ప్రజలను నిరాశ పర్చిన కేంద్ర బడ్జెట్

*కారేపలి, జూలై 24, ప్రభాతవార్త :*



కేంద్ర ఆర్దిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలని నిరాశపర్చిందని కాంగ్రెస్ నాయకులు, మాజీ రైతు బంధు మండల అద్యక్షుడు గుగులోత్ శ్రీను నాయక్ బుధవారం పేర్కొన్నారు. ఈఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ పరిశ్రమ గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకుండా కేంద్రం మరోసారి మోసం చేసిందని విమర్శించారు. ఈజీఎస్ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే బడ్జెట్‌లో కోతపెట్టిందని, ఉపాధి కల్పన, ఎరువులు, ఆహార సబ్సిడీలకు కోతపెట్టడం దారుణమన్నారు. పోలవరం ప్రాజెక్టుపై మక్కువ చూసి తెలంగాణలోని పాలమూరు, రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు ఇవ్వలేదని, ఎన్డీయే పాలిత రాష్ట్రాలకు వారాలజల్లు కురిపించి విపక్ష పార్టీల పాలిత రాష్ట్రాలకు అన్యాయం చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. పాత పెన్షన్, పాత ఇన్‌కమ్ టాక్స్ విధానాన్ని అమలు చేయాలనే ఉద్యోగుల డిమాండ్‌ను ప్రభుత్వ బడ్జెట్ పట్టించుకోలేదని, విద్యారంగానికి 6 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ ఉన్నా కేవలం 3.25శాతం నిధులు మాత్రమే కేటాయించి నిర్మలా సీతారాం చేతులు దులుపుకున్నారన్నారు. తెలంగాణకు బడ్జెట్‌లో ఇంత అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర బీజేపీ మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ నోరు మెదపకపోవడం విచారకరమన్నారు.

### ఎమ్మెల్యేకు టోనీ జన్మధిన శుభాకాంక్షలు



*కారేపల్లి, జూలై 24,, ప్రభాతవార్త :*
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మధిన సందర్భంగా ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు, కారేపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్ (టోనీ) బుధవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి కేక్ కట్ చేసి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుల తోటకూరి రాంబాబు, మైనార్టీ నాయకులు ఎస్‌కె షఫీ, కనతాల ఉపేందర్, బావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

*కారేపల్లి, జూలై 24, ప్రభాతవార్త :*



స్థానిక సినిమా సెంటర్‌లో మదన్‌లాల్ యువసేన ఆధ్వర్యంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకులు మాజీ వార్డు మెంబర్ గౌస్ ఉద్దీన్, సీనియర్ నాయకుడు గంగరబోయిన సత్యనారాయణ, యువజన నాయకుడు గంగరబోయిన మురళి, కొప్పెర సాయి, భూక్యా అనిల్, అజ్మీర రాజేష్, దామోర్ల నాగరాజు, బట్టు కళ్యాణ్, కాకటి సాయి, అలగడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన అధికారులు

### - కనీస సామర్ధ్యాలపై పరీక్షలు నిర్వహిస్తున్నారా...?

### - హెచ్ఎంను పరిశీలించిన ఎంపిడిఓ..



*తల్లాడ, జులై 24, ప్రభాతవార్త*

తల్లాడ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎస్‌యుఎంవి. కృష్ణారావుతో కలిసి మధ్యాహ్న భోజనం పథకం అమలును, పాఠశాల తరగతి గదుల్లో భోజన తీరును హెచ్ఎం పారుపల్లి ప్రసూనతో చర్చించారు. ఈ సందర్భంగా కూరగాయలు, గుడ్డు ఏర్పాటు చేయగా ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి రుచి చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిడిఓ పాఠశాలలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు ఉన్నారా, విద్యార్థి యొక్క కనీస సామర్ధ్యాలపై పరీక్షలు నిర్వహిస్తున్నారా.. వాటికి తగ్గట్లు ఏర్పాట్లు చేసిన రేట్లకు అనుగుణంగా బోధన చేస్తున్నారా.. టీచర్లు సమయ పాలన పాటిస్తున్నారా.. అవసరమైన చోట టీచింగ్ లెర్నిన్ మెటీరియల్ అందిస్తున్నారా.. అని హెచ్ఎంను ప్రశ్నించారు. అలాగే విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా కృషిచేస్తున్నారా.. అని ప్రశ్ని స్తూ పై పై మెరుగులు లేకుండా ఫలితాలపై దృష్టి సారించకుండా విద్యా ర్థి యొక్క అభ్యాసన సామర్ధ్యాన్ని పెంపొందించి విద్యార్థులకు చదువుపై ఆకర్షణ పెంచేలా కృషి చేయాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ఉన్నారని వాటికి తగ్గట్టు ప్రతి ఉపాధ్యాయుడు బోధన తీరు మెరుగుపరచుకుంటూ విద్యార్థులను ఆకర్షించే విధంగా కృషిచేసినప్పుడే ఫలితాల కంటే ముందు విద్యార్థులు చదువుపై ఆకర్షణ పొంది అక్షరాలపై దృష్టి సారిస్తారనే విషయాన్ని ఉపాధ్యాయులు గ్రహించాలని ఎంపిడిఓ కోరారు.

## రోడ్ల వెంట చెత్తా చెదారంపై నూతన కార్యదర్శి సీరియస్

*తల్లాడ, జులై 24, ప్రభాతవార్త*



తల్లాడ మేజర్ పంచాయితీలోని రాష్ట్రీయ రహదారిపై చెత్తా చెదారం ఉండటాన్ని రెండు రోజుల క్రితం బాధ్యతలు స్వీకరించిన ఎస్‌యుఎంవి. కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తల్లాడ – దేవరపల్లి రోడ్డుపై నిత్యం ఉన్నతాధికారులు, మంత్రులు పర్యటిస్తారని, గ్రామం బయట ఎలాంటి చెత్త వేసినా పట్టించుకోరనే లక్ష్యంతో కొందరు అడ్డగోలుగా చెత్త వేస్తున్నారని పంచాయితీ రాజ్ యాక్ట్ ప్రకారం తప్పని, ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు లాగే బయట పరిసరాలను భావించాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అడ్డగోలుగా చెత్త పారేసి వ్యక్తుల పట్ల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని హెచ్చరించారు. అలాగే వర్షాకాలం కావడంతో రహదారులు శుభ్రంగా ఉండేలా ప్రజలు కూడా సహకరించాలని, వర్షాలు తగ్గగానే మందులు పిచికారి చేయడం జరుగుతుందని అన్నారు.

## బాధితుడికి సెల్‌ఫోన్‌ను అప్పగించిన ఎస్సై

*తల్లాడ, జులై 24, ప్రభాతవార్త*



సీఈఐఆర్ నూతన సాంకేతికతో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి తల్లాడ ఎస్సై బి. కొండలరావు బుధవారం అందజేశారు. తల్లాడకు చెందిన దామవరపు వెంకటేశ్వర్లు గోపాలమిత్రగా పనిచేస్తుండగా రూ. 10700లు విలువ చేసే ఫోన్ బైక్‌పై వెళుతుండగా పోగొట్టుకోగా పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ ద్వారా సెల్‌ను స్వాధీనం చేసుకుని అప్పగించడం జరిగిందని ఎస్సై వివరించారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి




*కల్లూరు, జులై 24, ప్రభాతవార్త*

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ కార్యదర్శులకు సూచించారు. ప్రస్తుతం భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో నీటి నిల్వలు గృహాల మధ్య ఖాళీ స్థలాలలో దోమలు



పెరుగుతున్నాయని, వాటిని దోమలు పెరగకుండా ఫాగింగ్ చేయాలని, నీటి నిల్వలు దోమలు పెరుగుదల లేకుండా చేయాలని, అదే విధంగా గ్రామ కార్యదర్శులు ప్రస్తుతం సెలవులు పెట్టకుండా గ్రామాలలోనే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ఈజీఎస్ ఏపిఓ హేమమాలిని తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్

*తల్లాడ, జులై 24, ప్రభాతవార్త*



తల్లాడ నుండి వైరా వెళ్ళే రహదారిలో శ్రీ వెంకటేశ్వర బ్రిక్స్ ఇండస్ట్రీస్‌కు ఎదురుగా ఉన్న వ్యవసాయ పొలంలో దొంగలు ట్రాన్స్ ఫారంలోని కాపర్ వైర్‌ను చోరి చేశారని ట్రాన్స్‌కో ఎఈ రాజేష్ తెలిపారు. కాపర్ వైర్ విలువ రూ. 30,700లు ఉంటుందని తెలిపారు. కాపర్ వైర్ చోరి చేయడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, దొంగల ఆచూకి తెలిస్తే ఫిర్యాదు చేయాలని రాజేష్ కోరారు.

## కృష్ణమూర్తి దశ దిన కర్మకు హాజరైన డా. మట్టా



*సత్తుపల్లి, జూలై 24, ప్రభాతవార్త:*

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్సనల్ సెక్రటరీ భాస్కర్ శర్మ పెదనాన్న పురాణం కృష్ణమూర్తి దశ దిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరైనారు. వేంసూరు మండలం తాటాకులగూడెం – లక్ష్మీనారాయణపురం గ్రామంలో బుధవారం పురాణం కృష్ణమూర్తి దశదిన కర్మకు హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మంత్రి పీఎస్ భాస్కర్ శర్మను మరియు వారి కుటుంబ సభ్యులను డా. మట్టా దయానంద్ పరామర్శించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణి



*కల్లూరు, జులై 24, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో పురం వెంకటేశ్వర్లు, నున్న భారతమ్మ, బుర్రి మౌనికలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆదేశానుసారం నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిష్టంశెట్టి కొండలు, పెద్దబోయిన నరసింహారావు, బందెల రాధాకృష్ణ, మాడిశెట్టి శ్రీనివాసరావు, బుర్రి వీరయ్య, బోబోలు రమేష్, పెద్దబోయిన వెంకటేశ్వరరావు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర వినోదరావు జన్మదిన వేడుకలు



*కల్లూరు, జులై 24, ప్రభాతవార్త*

కల్లూరు మధిర రోడ్డులో గల మమత స్టూడియో నందు గుండపనేని అనిల్, బుర్రి వెంకటరామారావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నుండి ఖమ్మం జిల్లా నుంచి పోటీ చేసిన తాండ్ర వినోదరావు జన్మదిన వేడుకలు కల్లూరు మధిర రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి, పేదలకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురివెళ్ళ కృష్ణమాచారి, కేలోతు కృష్ణ, గంగవరపు లక్ష్మణరావు, పోలోజు సత్యనారాయణ, రాచబంటి చిన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సీఈఓ



*కల్లూరు, జులై 24, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా పరిషత్ సీఈఓ ఎస్. వినోద్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించి, పిల్లల అభిప్రాయాలను సేకరించారు. వారి వద్ద నుంచి సబ్జెక్టుల వారీగా ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి కస్తాల సత్యనారాయణ, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, పాఠశాల హెచ్ఎం నివేదిత, పద్మ, వసతి గృహాల సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట పిహెచ్‌సిని సందర్శించిన రాష్ట్ర మలేరియా, డెంగ్యూ, సికెల్‌సెల్ జాయింట్ డైరెక్టర్



ములకలపల్లి, జూలై 24 (ప్రభాతవార్త): మండల పరిధిలోని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర మలేరియా, డెంగ్యూ సికెల్‌సెల్ ఎనీమియా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అమర్‌సింగ్ బుధవారం సందర్శించారు. ఈ నేపథ్యంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సాయి కల్యాణ్‌ను మలేరియా, డెంగ్యూ, సికెల్‌సెల్ ఎనీమియా కార్యక్రమాలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం పిహెచ్‌సి పరిధిలోని తిమ్మంపేట



సబ్ సెంటర్‌లోని గుండాలపాడు గ్రామాన్ని సందర్శించి అక్కడ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి పరిసరాలను పరిశీలించారు. లార్వా కలిగిన కంటైనర్‌లను గుర్తించి ధ్వంసం చేశారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అదే విధంగా వైద్యాధికారి ఆధ్వర్యంలో గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయించి పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డైరెక్టర్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సమస్యలపై కార్యదర్శికి వినతి



రుద్రంపూర్, జూలై 24 - (ప్రభాతవార్త): పంచాయతీలోని సమస్యలు పరిష్కరించాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బడే రమేష్ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందించారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా కాలనీల్లో బ్లీచింగ్ పౌడర్, దోమల నివారణకు మెంథోపాస్, రోడ్లకు ఇరువైపులా పచ్చి మొక్కలు ఉండటం వల్ల దోమల బెడద అధికంగా ఉందని, గత నెలలో సమస్యలపై రాతపూర్వకంగా రాసి ఎంపీడీవో సత్యనారాయణను కూడా కలిశారు.

## కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

పెనుబల్లి, జూలై 24, (ప్రభాతవార్త): కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు అన్నారు. ఈ బడ్జెట్‌లో కార్పోరేట్ శక్తులకు, విదేశీ పెట్టుబడిదారుల సంతృప్తి పరచడం తప్ప దేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి

### - యూజీసీకి భారీగాతగ్గిన నిధులు

పాల్వంచ టౌన్, జూలై 24 - (ప్రభాతవార్త): కేంద్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ విద్యారంగానికి తీవ్ర మొండిచేయి చూపించిందని, దేశంలో విద్యాభివృద్ధి కోసం కనీసం కేటాయిం చాల్సిన నిధులను కేటాయించలేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అజిత్ అన్నారు. గత ఓటాన్ బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు, ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు కేవలం 0.1 మాత్రమే బడ్జెట్‌ను పెంచారు. బడ్జెట్ మొత్తంలో పెరిగినట్లు ఉన్న గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ తగ్గిందని, గత మొత్తం బడ్జెట్ రూ.45,03,638 కోట్ల నుంచి రూ.48,21,000 కోట్లకు పెరిగిందని, అంటే7 శాతం బడ్జెట్‌పెరిగిందని, కానీ విద్యారంగానికి తీవ్రంగా నిధులను తగ్గింపు చేశారన్నారు. ఉన్నత విద్యా సంస్థలు కేంద్ర విశ్వవిద్యాలయాలు అభివృద్ధి కోసం నిధులు ఇచ్చే యూజీసీకి భారీగా నిధులు కోతపెట్టారని, గత బడ్జెట్‌లో యూజీసీ రూ.5360 కోట్లు కేటాయించగా క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నారని అన్నారు.



## రుణమాఫీ రైతులకు తిరిగి బ్యాంక్‌లు రుణాలు ఇవ్వాలి



నేలకొండపల్లి, జూలై 24 (ప్రభాతవార్త): రైతు రుణమాఫీ వచ్చిన రైతులకు తిరిగి బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయ చంద్ర వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచ్, చెరువుమాధారం ఏపిజివిబి బ్యాంక్ బ్రాంచ్‌లను కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర, నేలకొండపల్లి మండల ఏవో డి.అరుణకుమారి సందర్శించారు. ఆయా బ్యాంక్‌ల మేనేజర్‌లతో రైతుల రుణమాఫీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది రైతులకు రుణమాఫీ వచ్చింది, రైతుల గ్రీవెన్స్‌ల గురించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రుణమాఫీ వచ్చిన రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలని వారు చెప్పారు. రైతులు ఆఫీసు గురించి సందేహాలను నివృత్తి చేయడానికి బ్యాంక్‌లో ఒక ఉద్యోగి ఉండాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు లాగిన్‌లో వెరిఫై చేసి అప్లికేషన్‌లు తీసుకుంటారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఇవోలు దుర్గా భవాని, బి.శిరీష, అరవింద్ పాల్గొన్నారు.

## కలుపు మందులు సకాలంలో వాడండి

నేలకొండపల్లి, జూలై 24 (ప్రభాతవార్త):



పొలాలలో రైతులు పైపాటు చేసుకుని కలుపు నివారించాలని, కలుపు మందులను సకాలంలో వాడాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర వెల్లడించారు. క్రాప్ బుకింగ్ వెరిఫికేషన్‌లో భాగంగా బుధవారం అప్పలనర్సింహాపురం గ్రామం లోని రైతుల పొలాలను కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర, నేలకొండపల్లి మండల ఏవో డి.అరుణకుమారి సందర్శించారు. రసం పీల్చే పురుగులకు పసుపు రంగు అట్టలను పెట్టాలని, కాండానికి మోనోక్రోటోఫాస్ మందు రాయాలని వారు చెప్పారు. గ్రామం లోని రైతులను కల్సి రైతు రుణమాఫీ గురించి సందేహాలను వారు నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏఇవోలు దుర్గా భవాని, బి.శిరీష, అరవింద్ పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## తెలంగాణ ఐటి రంగ దార్శనికుడు కేటీఆర్: బ్రహ్మయ్య



నేలకొండపల్లి, జూలై 24 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్రంను ఐటి రంగంలో అగ్రగామిగా నిలిపిన దార్శనికుడు మాజీ మంత్రి కేటీఆర్ అని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌ను మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కట్ చేసి అందరికి పంచారు. అనంతరం, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రపంచం లోని ప్రముఖ ఐటి కంపెనీలు తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నాయంటే అది కేటీఆర్ చొరవేనని ఆయన అన్నారు. నవశకానికి కేటీఆర్ దిక్సూచి అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో కేటీఆర్ సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు. రాబోయే రోజులలో కేటీఆర్ మార్గదర్శకంలో బిఆర్ఎస్ పార్టీ మరిన్ని విజయాలను సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి-3 ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, జిల్లా, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, సాయిని సత్యనారాయణ, పగిడిమర్రి అజయ్‌కుమార్, కమదనపు ప్రవీణ్, కుక్కల సామేలు, లింగంయలమంద, దాసరి ఉదయ్, నరేష్, వెంకయ్య పాల్గొన్నారు.

## ఎస్‌టివోగా షేక్.అబ్దుల్ హఫీజ్ బాధ్యతలు స్వీకారం

నేలకొండపల్లి, జూలై 24 (ప్రభాతవార్త): నేలకొండపల్లి ఎస్‌టివోగా షేక్.అబ్దుల్ హఫీజ్ ఇక్కడి సబ్ ట్రెజరీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎస్‌టివోగా విధులు నిర్వహిస్తున్న ఎన్‌వి కృష్ణారావు ఇల్లందు సబ్‌ట్రెజరీ ఆఫీసుకు బదిలీ పై వెళ్ళారు. ఈ స్థానంలో మహబూబాబాద్ సబ్‌ట్రెజరీ అధికారిగా పని చేస్తున్న షేక్.అబ్దుల్ హఫీజ్ బదిలీ పై ఇక్కడకు వచ్చి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సంబంధిత శాఖాపరమైన బదిలీల ప్రక్రియలో భాగంగా ఈ బదిలీలు జరిగాయి.



## నేడు రాజేశ్వరపురం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా బంద్

నేలకొండపల్లి, జూలై 24 (ప్రభాతవార్త): ఈ నెల 25వ తేదీన రాజేశ్వరపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రాజేశ్వరపురం విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఇ నారాయణరావు బుధవారం విలేకరులకు తెలిపారు. విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు అడ్డంకిగా ఉండటంతో విద్యుత్ సరఫరాకు తరచు అంతరాయం ఏర్పడుతున్నదని, అందు వలన చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం గంటలు 7-30 నిమిషాల నుంచి మధ్యాహ్నం గంటలు 12-30 నిమిషాల వరకు గ్రామాలతో పాటు రాజేశ్వరపురం 11కేవి ఫీడర్ పరిధిలోని రాజేశ్వరపురం గ్రామంలో కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# సూదిమందిచ్చి మందులిస్తేనే సరిపోదు..

-వ్యాధి నయమయ్యేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించండి
-వైద్యం కోసం వచ్చేవారికి ప్రభుత్వ వైద్యంపై భరోసాకల్పించండి
-రోగులకు నిర్వహించిన టేస్టుల వివరాలు కే-షీట్‌లో లేకుంటే ఎలా..?
-వైద్యులు ఇన్‌పెషెంట్స్‌ను ప్రతిరోజు రెండు సార్లు వార్డులలో పర్యవేక్షించాలి
-వైద్యం పట్ల నిర్లక్ష్యం సరికాదు..సెల్‌ఫోన్‌లు పక్కనబెట్టి పేషెంట్స్‌ను పట్టించుకోండి
-నెలరోజుల్లో వైద్యశాలకు అవసరమైన అవసరాలను సమకూరుస్తా
-ఇల్లెందు వైద్యశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు భరోసా కల్పించండి...వైద్యం కోసం వచ్చే వారికి సూదిమందించి, మందులిస్తేనే సరిపోదు...వ్యాధి తీవ్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలను కాస్త వివరించండి...రోగులకు నిర్వహించిన పరీక్షలకు సంబందించి కే-షీట్‌లో వివరాలు లేకుంటే ఎలా..? వైద్యుడిగా మీకు నిర్వహించిన పరీక్షల గురించి తెలుసు కానీ రోగికి ఎలా తెలుస్తుంది...వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరిపట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించండి..వారి నుంచి సమస్యలను అడిగితెలుసకోండి..వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడండి వాల్లల మనోధైర్యాన్ని నింపండి..నర్సులు కాస్త సెల్‌ఫోన్‌లను పక్కనపెట్టి అందించే వైద్యం పట్ల శ్రద్ద పెట్టండి అంటూ ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలను పరిశీలిస్తూ వైద్యులతో, నర్సులను ఉద్దేశించి మాట్లాడారు. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ బుధవారం వైద్యశాలను ఎంతో ఓర్పుగా అనువనువు పరిశీలించారు. వైద్యశాలలోని ప్రతి గదిని చూశారు. రోగులకు చికిత్స అందిస్తున్న గదులలో ఎక్కడపడితే అక్కడ ఉన్న వైద్యపరికరాలను మందులను చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టోర్ రూంలో ఉండాల్సినవి రోగుల పక్కన పడేస్తే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో వైద్యశాలలో ఒకే బెడ్‌లో ఇద్దరు ముగ్గురు పేషెంట్స్ వార్డులను తనిఖీ చేశారు. వైద్యం అందిస్తున్న తీరును నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో పారిశుద్య పనులను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ వైద్యశాల పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల నుంచి పాముకాటుతో వచ్చిన వారికి వైద్యం అందించడమే కాకుండా వెంటనే అక్కడి ఏఎన్ఎంకు, సెక్రటరీకి సమాచారాన్ని చేరవేయాలని ఫలితంగా ఆ చుట్టుపక్కల ప్రాంతంలో వెంటనే పారిశుద్య పనులు చేపట్టి విషపురుగుల సంచారాన్ని అరికట్టవచ్చని సూచించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల విపరీతంగా ఉన్న నేపథ్యంలో ఈ రెండు నెలల కాలం వైద్యులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్యంకు సంబందించిన మందులేమైనా కొరత ఉంటే వెంటనే అందుబాటులోకి తీసుకొస్తానని స్పష్టం చేశారు. వైద్యశాలలో వ్యాధులకు సంబందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పాటించాల్సిన అంశాలను ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా వైద్యశాల ఆవరణలో ఏర్పాటు చేయాలిని సూచించారు. ఇక వైద్యశాలలో ఏ పనిముట్లు కావాలన్నా, మందులు కావాలన్నా అందుకు సంబందించిన పూర్తివివరాలను, అంచనాలను ఆగష్టు 2వ తేదీలోపు పంపిస్తే వెంటనే మంజూరు చేసి అందిస్తామన్నారు. వైద్యశాలలోని రక్తనిలువగదిని, ల్యాబ్‌ను, వంటగదిని, ఫార్మసీస్టోర్‌ను, గర్భిణీస్త్రీల వార్డును నేరుగా పరిశీలించి లోటుపాట్లను అడిగితెలుసుకున్నారు. వైద్యశాలలోని డయాలసిస్ వార్డును పరిశీలించిన కలెక్టర్‌కు విద్యుత్తు సమస్యపై వివరించారు. స్పందించిన కలెక్టర్ కరెంట్ పోయినప్పుడల్లా జనరేటర్‌ను ఆన్‌చేయడం లాంటి పనులకు స్వస్తి చెప్పాలని ఆటోమెటిక్ స్విచ్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎక్స్ రే యంత్రం పనిచేయడం లేదంటూ పేర్కొనడంతో వెంటనే మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యశాలలో ఉన్న ప్రతి సమస్యను పరిశీలించానని నెలవ్యవధిలోనే సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో ధన్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వైద్యులు హర్షవర్దన్, బన్సిలాల్, రామ్‌నివాస్, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారు.

# విపత్కర సమయాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

- సైబర్ నేరాల పట్ల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు అవగాహన
- నూతన చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి
- నెలవారి సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు





కొత్తగూడెం క్రైం, జూలై 24 - ప్రభాతవార్త: విపత్కర సమయాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని, సైబర్ నేరాల పట్ల జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విపత్కార సమయాల్లో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, భారీ వర్షాల కారణంగా ఇబ్బందులకు గురైన ప్రజలకు అండగా నిలిచిన తీరు ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా అక్కడకు చేరుకొని ప్రజలకు అండగా ఉంటూ వారిలో ధైర్యాన్ని నింపుతూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కేసుల నమోదు, విచారణ విషయంలో ఏవైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల పట్ల సలహాలు, సూచనలతో వాటిని నివృత్తి చేసుకోవాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. చోరీ కేసుల్లో సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రస్తుతం పోలీస్ శాఖలో వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి దొంగతనం కేసుల్లో వెంటనే చేదించాలన్నారు. సైబర్ క్రమ్స్ బారిన పడకుండా, ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు సక్రమంగా విద్యాబోధన చేయాలి

-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త : ఉపాధ్యాయుల పనితీరు మెరుగుపరుచుకుని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందించాలని, సంబంధిత హెచ్.ఎం విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉపాధ్యాయులు సక్రమంగా విద్యాబోధన చేసేలా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలల్లోని పరిసరాలను, తరగతి గదులను, డార్మెటరి, డైనింగ్ హాల్, పరిశీలించి విద్యార్థులతో సబ్జెక్టుకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పివో మాట్లాడుతూ .. క్రిమి, కీటకాలు, పాములు, తేళ్లు సంచరించే అవకాశం ఉందని, అందుకు విద్యార్థులు ఎవరిని బయటకు రాకుండా చూడాలని, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండలా సంబంధిత పాఠశాల సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలోని కిచెన్‌షెడ్, ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం తప్పనిసరిగా భోజనం అందించాలని అన్నారు. పిల్లలకు సరిపడా డైనింగ్ హాల్, డార్మెటరి, కాంపౌండ్‌వాల్, మంచినీటి పంపు విడుతల వారీగా నిర్మాణం చేపడతామని, ప్రస్తుతం విద్యార్థులకు తాజా కూరగాయలతో వంట చేసి పెట్టాలని, వివిధ రకాల పండ్లను సమయానుకూలంగా అందించాలని హెచ్ఎంకు సూచించారు. అనంతరం పాఠశాలల్లోని స్టోర్ రూమ్, డార్మెటరి, ఆర్వో ప్లాంట్ విద్యార్థులు బస చేసే గదులను పరిశీలించి శుభ్రత పాటించాలని ఆయన అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి పూట ప్రత్యేకించి చదువుకోవడానికి నియమించిన ఉపాధ్యాయులు తప్పనిసరిగా పిల్లలకు వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం వెంకటేశ్వరచారి, డీఈ హరీష్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ మిలీషియా డిప్యూటీ కమాండర్ అరెస్టు

-వివరాలు వెల్లడించిన ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్

భద్రాచలం, ప్రభాతవార్త :



నిషేధిత భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) మిలీషియా డిప్యూటీ కమాండర్‌ను అరెస్టు చేసిన భద్రాచలం ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, 141 బెటాలియన్ సీఆర్పీఎఫ్ సిబ్బంది తాలిపేరు లెఫ్ట్ కెనాల్ వద్ద సంయుక్తంగా వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తప్పించుకుని పారిపోతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, ఇతను మావోయిస్టు పార్టీ డిప్యూటీ కమాండర్ కారం సమ్మయ్యగా గుర్తించడం జరిగిందని అన్నారు. మావోయిస్టు అగ్రనేతల ఆదేశాల మేరకు పేలుడు సామాగ్రిని రవాణా చేస్తుండగా పట్టుబడినట్లు తెలియజేశారు. ఇతను గత 6 సంవత్సరాల నుంచి మావోయిస్టు పార్టీకు కొరియర్‌గా పనిచేస్తున్నాడని, కోమటిపల్లి ఆర్పీసీ మిలిషియా సభ్యుడిగా రిక్రూట్ అయ్యి, గత సంవత్సరం క్రితం కోమటిపల్లి ఆర్పీసీ మిలీషియా డిప్యూటీ కమాండర్‌గా పనిచేస్తున్నాడని, 2022 జూలై ఆగష్టు నెలలో చర్ల మండలం పూసుగుప్ప అటవీ ప్రాంతంలో కూంబింగ్‌కు వచ్చే పోలీసులను చంపాలనే లక్ష్యంతో ప్రెజర్ మైన్స్‌ను అమర్చిన సంఘటనలలో పాల్గొన్నట్లు వెల్లడించారు. అనంతరం మావోయిస్టు పార్టీకు ప్రత్యేకంగా కానీ, పరోక్షంగా కాని ప్రజలు సహకరించవద్దని, ఒకవేళ ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిదంగా మావోయిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలవాలనుకునే వారు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీసులు తలపెట్టిన ఆపరేషన్ చేయూత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని స్వచ్ఛందంగా కానీ, బంధుమిత్రుల ద్వారా కానీ తమ దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో కానీ, జిల్లా పోలీసు ఉన్నతాధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## నిరంతర పోరాట యోధుడు రావులపల్లి నాగభూషణం

**-సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నిరంతరం పోరాటం చేసిన యోధుడు రావులపల్లి నాగభూషణం అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. రావులపల్లి నాగభూషణం 9వ వర్ధంతి సభ స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకుడు మారెడ్డి శివాజీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలో కనీస రవాణా సదుపాయాలు లేని రోజుల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని అన్నారు. పేదల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ఉక్కు కుడికిలి బిగించి అధికారుల మెడలను వంచి పరిష్కార మార్గాలు చూపారని, పొగాకు రైతులు సమస్యలతో పాటు ఏజెన్సీ రైతాంగ సమస్యలను తీర్చేందుకు పోరాటాలు చేశామని, ఎందరో పేదలకు భూములు పంచి అందరి గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయరని కొనియాడారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ .. పార్టీ నిర్మాణం కోసం ఎన్నో త్యాగాలు చేవారని, ఆయన కృషి వల్లనే జెన్సీ ప్రాంతంలో ఎర్రజెండా రెపరెపలాడిందని అన్నారు. పేదల పక్షాన నిలబడుతూ తుది శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ జెండాను మోసారని అన్నారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త రావులపల్లి నాగభూషణం ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, మహేష్, కొండబాబు, త్రిమూర్తులు, సాధనపల్లి సతీష్, పితాని మనస్సే, కొక్కిరేణి అశోక్‌కుమార్, కంభం మెట్టు శ్రీనివాస్, ఎండి వలి, కవిటపు మహేష్, కరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిది మంది ఎంపీలున్నా.. తెలంగాణకు గుండు సున్నా

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా .. బడ్జెట్‌లో గుండు సున్నా కేటాయించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా ఆ యాక్ట్ పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరును ప్రస్తావించలేదని, కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేపపెట్టిన బడ్జెట్‌లో ఎక్కడా తెలంగాణ పేరే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ 3.0 ప్రభుత్వాన్ని నిలబెట్టిన జేడీయూ, టీడీపీ పాలిత రాష్ట్రాలైన బీహార్, ఏపీకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని, తెలంగాణను పదేళ్ళుగా వివక్షన చూపుతూనే ఉందని, నేటికి కూడా విభజన చట్టంలో పేర్కొన్న హామీలను నెరవేర్చడం లేదని మండిపడ్డారు. వికసిత్ భారత్ అంటూ బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు లాభం చేకూర్చే విధంగా, ఐదేళ్ల తమ కుర్చీని కాపాడుకునే విధంగా బడ్జెట్ ఉందని, నిధుల కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. ఇక్కడ బీఆర్ఎస్‌కు పట్టిన గతే రేపు బీజేపీకు కూడా పడుతుందని జోష్యం చెప్పారు.

## రాష్ట్ర ప్రగతి కోసం పరితపించే నాయకుడు కేటీఆర్

*సారపాక, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రగతికి పరితపించే నాయకుడు మాజీ ఐటీ, పురపాలక శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా సారపాక పట్టణ పార్టీ కార్యాలయంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

## పోలవరం ప్రాథమిక పాఠశాలలో శిక్షా సప్తాహ్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



జాతీయ విద్యావిధానం అమలులోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మండలంలోని పోలవరం ప్రాథమిక పాఠశాల నందు పాఠశాల ఇంచార్జ్ ఉమా ఆధ్వర్యంలో శిక్షా సప్తాహ్ మూడో రోజు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో స్పోర్ట్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటీసీ ఎమ్మెస్కే ప్రథమ్ సంస్థ స్టేట్ హెడ్ హనుమంతు, క్లస్టర్ హెడ్ నరేష్‌కుమార్, ట్రైనర్ అజయ్‌కుమార్, మెంటర్ ఉప్పల్, ఏపీసీ చైర్ పర్సన్ చిలకమ్మ పాల్గొని ఆటల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులను ప్రధానం చేశారు.

## సీపీఐ బలోపేతానికి నాగభూషణం సేవలు మరువలేనివి

**-సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా**

**రావులపల్లి నాగభూషణం 9వ వర్ధంతి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం డివిజన్‌లో సీపీఐ పార్టీ బలోపేతానికి రావులపల్లి నాగభూషణం చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రవికుమార్‌లు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు రావులపల్లి నాగభూషణం 9వ వర్ధంతిని బుధవారం నర్సాపురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపల్లి రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు రావులపల్లి రాంప్రసాద్‌లు నాగభూషణం స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ … సీపీఐ పార్టీ బలోపేతానికి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు ఏజెన్సీలోని ప్రజల అబివృద్ధికి ఎన్నో ఉద్యమాలు చేపట్టిన మహానాయకుడు నాగభూషణం అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం సీపీఐ పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంజా లక్ష్మయ్య, కిలిమి ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు, తాటిపూడి రమేష్, చెంచెల కృష్ణ, నర్సింహారావు, రావులపల్లి పృధ్వీ, రామకృష్ణ, రామిరెడ్డి, సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 48వ జన్మదిన వేడుకలను లక్ష్మీనగరం గ్రామంలో ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్‌కు దక్కుతుందని పలువురు వక్తలు కొనియాడారు. ఐటీ రంగాన్ని ప్రపంచ దేశాలను తలదన్నే విధంగా తెలంగాణలో అభివృద్ధిపరిచారని, హైద్రాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన ఘనత కేటీఆర్‌కు దక్కుతుందని అన్నారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్‌లను పంచిపెట్టారు. ఆ పార్టీ నాయకులు కణితి రాముడు, దామెర్ల శ్రీనివాస్, మోతుకూరి శ్రీకాంత్, నోముల రామిరెడ్డి, ఖాదర్, అనిల్, వెంకటేష్, భూపతి, కృష్ణబాబు, జైసింహా, తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం రోడ్డుకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి

**-రహదారి శిథిలావస్థకు చేరడంతో**

**వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు**

**-ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం టూ అచ్యుతాపురం గ్రామాలకు వెళ్ళే రహదారి అభివృద్ధికి తక్షణమే నిధులు కేటాయించి పనులను ప్రారంభించాలని ఏఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆ రెండు గ్రామాల మధ్య ఉన్న కల్వర్ట్ కృంగిపోవడంతో అటువైపు వెళ్తున్న వాహనదారులకు ప్రమాదాలు చోటుచేసుకుని గాయాల పాలు అవుతున్నారని, ఎన్ని సార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా పట్టింపులేదని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో కల్వర్ట్ మరింతగా కృంగిపోయి ఆ రెండు గ్రామాల మధ్య రహదారి సౌకర్యం పూర్తిగా నిలిచిపోతుందని ముందస్తు చర్యల్లో భాగంగా రహదారిని అభివృద్ధి పరచాలని ఆయన డిమాండ్ చేశారు.

## నయనానందకరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, దోమల వ్యాప్తి చెందకుండా నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలని నర్సాపురం వైద్యుడు డా. సుభాష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండ లపరిధిలో మహదేవపురం గ్రామాన్ని ఆయన సందర్శించి జ్వరపీడితులను ఆయన పరామర్శించి వైద్య చికిత్సలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి దోమల వ్యాప్తి నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆశావర్కర్‌కు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రజలకు ఎటువంటి అనారోగ్యం వచ్చినా స్థానిక ఆశావర్కర్, ఏఎన్ఎంను లేదా పీహెచ్‌సీను సందర్శించి వైద్య చికిత్సలు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.